


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
15-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 165

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## ఈ నెలలోనే రైతు భరోసా సాయం

హైదరాబాద్, క్రైమ్ మిర్రర్: తెలంగాణ రైతాంగం ఆశగా ఎదురు చూస్తున్న రైతు భరోసా సాయం సొమ్ము ఈ నెల 17 లేదా 18న రైతు ల ఖాతాల్లో జమా కానుంది.

2లో

## క్వింటాల్ మిరప రూ.87,786

రైతును సన్మానించిన తోటి రైతులు

క్రమంగా ధరలు పెరుగుదల

రైతుల కళ్లలో ఆనందం

**అనంతపురం ,ప్రభాత సూర్య :** అనంతపురం జిల్లా రాయదుర్గం మండలంలోని వద్రవన్నూరుకు చెందిన తిప్పేస్వామి అనే రైతు డబ్బీ డ్రై మిరపను పండించారు.



2లో

## బిజెపితో బిఆర్ఎస్ పొత్తులకు తెర

తోకపార్టీలకే తోక పార్టీగా మారిన బిఆర్ఎస్

సిపిఐకి మద్దతు ఇస్తామనడమే ఇందుకు నిదర్శనం

మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత


## కరీంనగర్ మేయర్ పీఠం

# బిజెపిదే

కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొడుతాం

ప్రజాతీర్పును కాలరాసేలా కుట్రలు

కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, ప్రభాత సూర్య:** అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. అత్యధిక స్థానాలు చేజెక్కించుకున్న తామే కరీంనగర్ మేయర్ పీఠం పక్కా ప్లాన్‌తో వ్యూహాత్మకంగా దక్కించుకోబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహరిస్తే.. వారి మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం బయట పెడతానని తేల్చి చెప్పారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా



## హంగ్ మున్సిపాలిటీస్..

జోరందుకున్న క్యాంపు రాజకీయాలు

ఛైర్మన్ పీఠాలను దక్కించుకునే యత్నం

పావులు కదుపుతున్న ప్రధాన పార్టీలు

అభ్యర్థులను ప్రత్యేక శిబిరాలకు తరలింపు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ కార్పోరేషన్లకు మినహా జరిగిన

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణలో మారుతున్న

# సమీకరణాలు

**మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం**

హంగ్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ నజర్

కనీసం 20 కైవసం చేసుకునేలా కసరత్తు

మున్సిపల్ ఫలితాలపై పార్టీ నేతలతో సిఎం రేవంత్

గెలిపించిన సీనియర్ మంత్రులకు అభినందనలు

భద్రాద్రి కొత్తగూడెంపై కుదిరిన అవగాహన

మేయర్ సిపిఐకి, డిప్యూటి మేయర్ కాంగ్రెస్‌కు

సిఎం రేవంత్‌తో పల్లా వెంకట్ రెడ్డి భేటీలో నిర్ణయం



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సిఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. మనపట్ల ప్రజల నమ్మకం పెరిగేలా అభివృద్ధి సాగాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలతో సమావేశమయ్యారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో

2లో

# దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది

ఈశాన్య ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తున్నాం!

అసోంకు కీలకం కానున్న రాబోయే ఐదేళ్లు

ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. దేశాన్ని ముక్కలు చేయాలని కలలు కనేవారిని, ఈశాన్య ప్రాంతాన్ని భారత్ నుంచి వేరు చేయాలని నినాదాలు చేసేవారిని హస్తం పార్టీ సమర్థిస్తుందని విమర్శించారు. దేశాన్ని విభజించాలనుకునేవారే కాంగ్రెస్ ఆరాధకులుగా మారుతారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ముస్లిం లీగ్ దేశాన్ని విభజించిందని, ఇప్పుడు నేటి కాంగ్రెస్ 'ముస్లిం లీగ్ మావోయిస్టు కాంగ్రెస్'గా మారిందని దుయ్యబట్టారు. అందుకే కాంగ్రెస్ పట్ల అసోం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అసోంలోని గువాహటిలో జరిగిన ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు.

2లో



## అమెరికా ఒప్పందంతో రైతులకు తీవ్ర నష్టం

వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారు

ఒప్పందంపై భ్రమలు కల్పిస్తున్న ప్రధాని మోదీ

కాంగ్రెస్ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే

అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం

మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు.



## 16న ఎపికి వస్తున్న బిల్‌గేట్స్

మూడుసార్లు ఎపికి రప్పించిన ఘనత నాదే

సంజీవిని పథకం వస్తున్నారని వెల్లడించిన చంద్రబాబు



**అమరావతి, ప్రభాత సూర్య :** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ 16న సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శనివారం అమరావతిలో పార్టీ ఎమ్మెల్యేలతో నిర్వహించిన భేటీలో సీఎం చంద్రబాబు ఈ విషయం వెల్లడించారు.

6లో

## మేయర్ పదవిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోం



ఇది తమకు వచ్చిన గొప్ప అవకాశం

ఎవరైనా మాకు మద్దతు ఇస్తే స్వాగతిస్తాం

కేటీఆర్ స్వయంగా ఫోన్ చేసి మద్దతు తెలిపారు

సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వెల్లడి

## ఈ నెలలోనే రైతు భరోసా సాయం

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇస్తే రైతుల ఖాతాల్లో వేసేందుకు రాష్ట్ర ఆర్థిక శాక నిధులను ఇప్పటికే కుదుర్చుకున్నది. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం, ప్రజల నుంచి సానుకూలత ఉండడంతో మార్చి నెలలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో ఉంది. ఈ నెలాఖరుకు పరిషత్ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. గత వానాకాలంలో 2025-26 ఖరీఫ్ సీజన్ 69,39,548 మంది లబ్ధిదారుల ఖాతాలలో రైతు భరోసా సాయం వేశారు. ఒక ఎకరాకు రూ.6 వేల చొప్పున మొత్తం రూ.8,744.13 కోట్లు బదిలీ చేశారు. తొలి రోజు ఒక ఎకరా నుంచి ప్రారంభించి మొత్తం తొమ్మిది రోజుల పాటు ఈ మొత్తాన్ని వారి వారి ఖాతాల్లో జమ చేశారు. వీరందరికీ ఈసారి కూడా బదిలీ చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేశారు. బోగస్ లబ్ధిదారులను ఏరివేసేందుకు హైదరాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శాటిలైట్ సర్వే నిర్వహించారు. ఎక్కడ సాగు భూమి ఉంది, బోగస్ లబ్ధిదారులు ఎవరు అనే వివరాలతో ఇటీవలే వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రభుత్వానికి నివేదిక పంపించింది.

## దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసోం ఆకలితో అలమటించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. అలాగే భయం గుప్పిట్లో ఉందన్నారు. అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా తప్పించుకునే హస్తం పార్టీ అసోంను అభివృద్ధి చేయగలదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో కేంద్రం నుంచి అసోం పన్ను వాటాగా రూ.10,000 కోట్లు మాత్రమే అందుకునేదన్నారు. ఇప్పుడు బీజేపీ సర్కార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కన్నా 5 రెట్లు ఎక్కువను పన్ను వాటాగా అందుకుంటోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విస్మరించిన ఈశాన్య ప్రాంతాలకు తాము భక్తితో సేవ చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అసంతృప్తికి అతిపెద్ద కారణం ఓటు బ్యాంకు రాజకీయాలే. హస్తం పార్టీ ఎప్పుడూ అసోంను ఎన్నికల కోణంలోనే చూసింది. ఆ పార్టీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అసోంకు చేరడానికి సంవత్సరాల కాలం పట్టింది. కానీ బీజేపీ ఎల్లప్పుడూ అసోం, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూనే ఉంది. కొంతకాలం క్రితం దేశంలో మొట్టమొదటి స్లీపర్ వందే భారత్ రైలు అసోం నుంచే ప్రారంభమైంది. సెమీకండక్టర్ రంగంలో అసోం వృద్ధి ఇంజిన్‌గా మారుతోంది. ఇక్కడ తయారయ్యే చిప్‌ల గురించి అసోం టీ లాగా ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునే రోజు ఎంతో దూరంలో లేదు. ఆ రాష్ట్ర వృద్ధి ప్రయాణాన్ని చాయ్ నుంచి చిప్స్ వరకు చూడవచ్చని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 3జీ, 4జీ టెక్నాలజీ వచ్చిందని, అలాగే 2+ స్కామ్ కూడా వచ్చిందని మోదీ ఎద్దేవా చేశారు.

## కరీంనగర్ మేయర్ పీఠం బిజెపిదే

ఉందని కేంద్రమంత్రి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు భాజపాలో చేరారని, మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశామని వెల్లడించారు. మున్సిపల్ పీఠం ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ఇప్పటివరకూ రూ.1,400 కోట్ల పనులు చేశామని తెలిపారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించినందుకు కరీంనగర్ ప్రజలకు బండి కృతజ్ఞతలు చెప్పారు. ఎంఐఎం రివైవల్ డే నిర్వహించడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. దేనికోసం రివైవల్ డే చేస్తున్నారని ప్రశ్నించారు. రజాకర్ల రాజ్యం తెస్తారా.. మహిళలను కించపరిచి బతుకమ్మ ఆడిస్తారా.. పాత రాజ్యం తెస్తామని ఎంఐఎం రివైవల్ డే చేస్తుందా? అని నిలదీశారు. వారి ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. ఎంఐఎం ప్రాబల్యం ప్రతి ఎన్నికల్లో తగ్గుతుందని, భాజపా బలపడుతూ వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపా అభ్యర్థుల విజయం పట్ల రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.

## అమెరికా ఒప్పందంతో రైతులకు తీవ్ర నష్టం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(ఆర్ఎన్ఎ): అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. ప్రధాని, ఆయన కేబినెట్ మంత్రులు ప్రజల్లో భ్రమలు కల్పిస్తున్నారని ఆయన ఎక్స్‌లో దుయ్యబట్టారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు. భారత్‌లోని టెక్స్‌టైల్ రంగం 5 కోట్ల కుటుంబాలకు ఉపాధినిస్తోంది. నరేంద్ర మోదీ అమెరికాతో చేసుకున్న ఒప్పందం భారత టెక్స్‌టైల్ రంగాన్ని అంతం చేస్తుంది. ఈ విషయం నరేంద్ర మోదీకి, మొత్తం భారతదేశానికి తెలుసు. అదే నేను పార్లమెంటులో చెప్పాను. బంగ్లాదేశ్‌కు 0% పన్ను, భారత్‌కు 18% పన్ను విధిస్తున్నారు. అందువల్ల భారత టెక్స్‌టైల్ పరిశ్రమను బంగ్లాదేశ్ టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతీస్తుంది. మనకు కూడా ఆ రాయితీ కావాలంటే అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాలని కేంద్రమంత్రి ఒకరు చెప్పారు. కానీ అసలు నిజం ఏమిటంటే మన పత్తి బంగ్లాదేశ్‌కు వెళ్తుంది. మన పత్తి ద్వారానే భారత్‌లో టెక్స్‌టైల్ మిల్లులు నడుస్తున్నాయి. ఒకవేళ మనం బంగ్లాదేశ్ లాగా అమెరికా పత్తిపై ఆధారపడితే మన దేశంలో పత్తి రైతులు, వస్త్ర పరిశ్రమ నాశనమైపోతాయి. ఒకవేళ మనం అమెరికా పత్తిని దిగుమతి చేసుకోకపోతే మన టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతింటుంది. ఇదే అసలు నిజం. పీయూష్ గోయల్ అబద్ధాలు చెప్పవద్దు. అందుకే 'సరెండర్' అంటున్నాను. ఎందుకంటే ఈ ఒప్పందం వల్ల పత్తి రైతు నష్టపోతాడని అన్నారు. ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్? గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ? ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్? గాంధీ విమర్శించారు. గత వారం భారత్?-అమెరికా మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. అయితే, ఈ ఒప్పందంలో యూఎస్? పారిశ్రామిక వస్తువులు, విస్తృత శ్రేణి ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తొలగించడం లేదా తగ్గించడం వంటివి ఆ ఒప్పందంలో ఉన్నాయి. వీటిలో పశుగ్రాసం కోసం ఎర్ర జొన్న, చెట్ల గింజలు, తాజా ప్రాసెస్ చేసిన పండ్లు, సోయాబీన్ నూనె, వైన్, స్పిరిట్స్, అదనపు ఉత్పత్తులు ఉన్నాయి. ప్రతిగా, యునైటెడ్ స్టేట్స్ వస్త్రాలు, తోలు, పాదరక్షలు, ప్లాస్టిక్, రబ్బరు, సేంద్రీయ రసాయనాలు, గృహాలంకరణ, చేతివృత్తుల ఉత్పత్తులు వంటి ఎంపిక చేసిన భారతీయ వస్తువులపై 18 శాతం సుంకాలను వర్తింపజేయనుంది.

# హంగ్ మున్సిపాలిటీస్..

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో కొన్ని స్థానాల్లో ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారు. జగిత్యాల జిల్లా రాయికల్, జనగామ, జోగులాంబ గద్వాల జిల్లాలో గద్వాల, వడ్డేపల్లి,అలంపూర్, కరీంనగర్ జమ్మికుంట, కుమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, క్యాతనపల్లి, మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాద్, కే సముద్రం, మహబూబ్ నగర్ జిల్లాలో దేవకద్ర, మేడ్చల్ జిల్లాలో అలియాబాద్, నారాయణ పేట జిల్లాలో నారాయణపేట, నిర్మల్ జిల్లాలో బైంసా, ఖనాపూర్, నిజామాబాద్ జిల్లాలో బోధన్, రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ, రంగారెడ్డిజిల్లా మొయినాబాద్, సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారం, సంగారెడ్డి జిల్లా కోహిర్, జహీరాబాద్, వనపర్తిజిల్లా అమరచింత, వరంగల్ జిల్లా వర్ధన్నపేట, యాదాద్రిజిల్లా పోచంపల్లి, మెదక్ జిల్లా నర్సాపూర్, మెదక్ మున్సిపాలిటీల్లో రాజకీయ పార్టీలకు ఓటర్లు దిమ్మతిరిగే తీర్పు ఇచ్చారు. మున్సిపాలిటీల్లో రాజకీయ పార్టీలకు స్వతహాగా వార్డుల్లో మెజారిటీ సభ్యుల బలం లేకుండా పోయింది. దీంతో ఈ మున్సిపాలిటీల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు కీలకం కాబోతున్నారు. కొన్ని మున్సిపాలిటీల్లో రాజకీయ పార్టీలు కలిసి సంకీర్ణకూటమిగా ఏర్పడి పాలకవర్గాలను ఏర్పాటు చేయబోతున్నాయి. మెజారిటీ రాని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయ పార్టీలు అధికారం చేజిక్కించుకోడానికి ఇండిపెండెంట్ అభ్యర్థుల మద్దతుకోసం బేరసారాలుమొదలుపెట్టాయి. ఆయా మున్సిపాలిటీల్లో గెలుపొందిన ఇండిపెండెంట్ అభ్యర్థులను రహస్య స్థావరాలకు తరలించి భారీస్థాయిలో బేరసారాలాడుతున్నట్లు సమాచారం. ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్ మున్సిపాలిటీలో ఎన్నికల ఫలితాలు రాజకీయ పార్టీలకు దిమ్మతిరిగేలా చేశాయి. 49 వార్డులతో అతిపెద్ద మున్సిపాలిటీగా ఆదిలాబాద్ ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఇక్కడ మున్సిపల్ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలంటే... 25 మంది వార్డు సభ్యుల బలం అవసరం. అయితే ఇక్కడ 21 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. 11 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. 11 వార్డుల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు సత్తాచాటారు. కేవలం 6 వార్డుల్లో మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. ఇక్కడ ఇండిపెండెంట్ అభ్యర్థులు కీలకమయ్యారు. వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీలో ఎన్నికల ఫలితాలు రాజకీయ పార్టీలను ఖంగు తినిపించాయి. ఇక్కడ 18 మున్సిపాలిటీలున్నాయి. మున్సిపల్ పాలకవర్గాన్ని ఏర్పాటుచేయాలంటే 9 మంది వార్డుసభ్యుల మద్దతు అవసరం. ఇక్కడ 8వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు, 8వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. రెండు వార్డుల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుపొందారు. ఇక్కడ ఇండిపెండెంట్ అభ్యర్థులు కింగ్ మేకర్లుగా మారారు. ఇండిపెండెంట్లు ఏపార్టీకి మద్దతు ఇస్తారు? ఏపార్టీకి షాకిస్తారోనని ఆసక్తికర చర్చసాగుతోంది. మెదక్ మున్సిపాలిటీలో 32 వార్డులున్నాయి. ఇక్కడ మున్సిపల్ పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలంటే 17 మంది వార్డు సభ్యులుండాలి. కానీ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 15 వార్డుల్లో బీఆర్ఎస్, 14 వార్డుల్లో కాంగ్రెస్, రెండు వార్డుల్లో బీజేపీ, ఒకవార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించారు. ఇక్కడ ఇండిపెండెంట్ అభ్యర్థి మద్దతుతోపాటు, ఎక్స్ అఫిషియో సభ్యుల మద్దుతు చాలా కీలకంగా మారింది. మెదక్ మున్సిపాలిటీని కైవసం చేసుకోడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తీవ్రంగా కసరత్తుచేస్తున్నాయి. మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీలోనూ ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారు. ఇక్కడ 15 మున్సిపాలిటీ వార్డులు ఉన్నాయి.

## బిజెపితో బిఆర్ఎస్ పొత్తులకు తెర

హైదరాబాద్,ఫిబ్రవరి14: మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు తొలి అడుగు పడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కంచుకోట ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ బలహీన పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని అన్నారు. కమ్యూనిస్టులను తోక పార్టీగా అభివర్ణించిన బీఆర్ఎస్.. ఇప్పుడు సీపీఐకు మద్దతు ఇస్తానంటోందని వ్యాఖ్యలు చేశారు. తోక పార్టీలకే.. బీఆర్ఎస్ తోక పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. సీపీఐ అడగకుండానే.. కొత్తగూడెంలో సీపీఐకు కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇవ్వటం దిగజారుడే అని చెప్పుకొచ్చారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో కూనంనేని సాంబశివరావు ఎన్ని మాటలు అన్నారో కేటీఆర్‌కు గుర్తు లేదా అని కవిత ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని ఆరోపణలను కేటీఆర్ ఒప్పుకున్నట్లేనా అని కవిత నిలదీశారు. కార్మికుల కోసం సీపీఐకు మద్దతు అంటోన్న కేటీఆర్ నయ వంచన చేసుకుంటున్నారని అన్నారు. అవసరం వచ్చినప్పుడు.. బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తొస్తారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని మున్సిపల్ ఫలితాలు చెప్తున్నాయన్నారు. మున్సిపాలిటీలను తీర్చిదిద్దానని చెప్పుకుంటోన్న కేటీఆర్.. ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. ఈ స్థానాలు రావడమే ఎక్కువ అన్నట్లు కేటీఆర్ మాట్లాడటం సిగ్గు చేటని విమర్శించారు.

# తెలంగాణలో మారుతున్న సమీకరణాలు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేయడమే కాకుండా.. నిజామాబాద్, కొత్తగూడెం కార్పొరేషన్లలో మేయర్ పీఠాలను కైవసం చేసుకునే వ్యూహాలపై దిశానిర్దేశర చేశారు. మంచి ఫలితాలు సాధించారని మంత్రులు, సీనియర్ నేతలను అభినందించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నమ్మకాన్ని కల్పించామన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత ముందుకెళ్లాలన్నారు. సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఫలితాలను బేరీజు వేసుకుని మరింతగా పార్టీని పటిష్టం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. హంగ్ అసెంబ్లీలు ఉన్నచోట వాటిని దక్కించుకునేలా వ్యూహాత్మకంగా కదలాలని అన్నారు. ఇందులో మంత్రులు, పిసిసి చీఫ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చినా, నిజామాబాద్, కొత్తగూడెంలలో మేయర్ పదవులను దక్కించుకోవడంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. నిజామాబాద్‌లో మేయర్ పీఠం దక్కించుకునేందుకు ఎంఐఎం పార్టీతో చర్చలు జరపాలని పీసీసీ చీఫ్‌కు సీఎం రేవంత్ సూచించారు. కొత్తగూడెంలో స్వతంత్ర అభ్యర్థులు, ఇతర చిన్న పార్టీల మద్దతు కూడగట్టి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని నిర్ణయించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై మంత్రులను, కార్యకర్తలను అభినందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనులను మా ప్రజా ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే చేసి చూపించింది. మా సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకున్న నమ్మకమే ఈ విజయానికి పునాది' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రులందరూ కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ స్థాయిలో ఫలితాలు వచ్చాయని ఆయన కొనియాడారు. ఎన్నికల విజయం కేవలం ఆరంభం మాత్రమేనని, అసలైన అభివృద్ధి ఇప్పుడే మొదలవ్వాలని మంత్రులకు సీఎం సూచించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు, మంత్రులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను, సంక్షేమ ఫలాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్నికలనూ ఎదుర్కోవాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇదిలావుంటే సీఎం రేవంత్‌రెడ్డితో సీపీఐ నేత పల్లా వెంకట్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, తాజా పరిణామాలు, కొత్తగూడెం కార్పొరేషన్ గురించి చర్చించారు.

## మేయర్ పదవిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్,ఫిబ్రవరి14: కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారింది. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీపీఐకి బేషరతుగా మద్దతు ప్రకటించడం రాజకీయంగా సంచలనంగా మారింది. కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ అత్యధిక స్థానాలు గెలుచుకున్న నేపథ్యంలో, తాము మద్దతు ఇస్తామని కేటీఆర్ స్వయంగా ఫోన్ చేసి తెలిపారని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. మీరు గెలిచారు కాబట్టి మీకు మద్దతు ఇస్తాం అని కేటీఆర్ చెప్పినట్లు ఆయన ధృవీకరించారు. కూనంనేని మాట్లాడుతూ.. మేయర్ పదవిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోమన్నారు. ఇది తమకు వచ్చిన గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. ఎవరైనా మద్దతు ఇస్తే స్వాగతిస్తామని చెప్పారు. ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని, మేయర్ పీఠాన్ని దక్కించుకోవడంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌తో పాటు పలువురు ఇండిపెండెంట్లు కూడా మద్దతు ఇస్తామని ముందుకు వచ్చినట్లు తెలిపారు. అయితే పొత్తుల విషయంలో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంపై మరో రెండు రోజుల్లో పార్టీ అంతర్గత సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని కూనంనేని తెలిపారు.



## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ఫార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు.

## క్వింటాల్ మిరప రూ.87,786

(మొదటి పేజీ తరువాయి)

ఈ మిరప పంటను కర్ణాటకలోని బ్యాడిగి మార్కెట్ తరలించగా రికార్డు స్థాయి ధర పలికింది. క్వింటాల్ మిర్చి ఏకంగా రూ.87,786 పలికింది. దీంతో రైతును మార్కెట్ అధికారులు, వ్యాపారులు, తోటి రైతులు సన్మానించారు. పూలమాలలు వేసి, స్వీట్లు తినిపించారు. మంచి ధర పలకటంతో మిరప రైతులు సంబరాలు చేసుకున్నారు. మరోవైపు గత రెండేళ్లుగా మిరప రేట్లు చతికిలపడ్డాయి. ఇటీవల మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. దీంతో మిరప రైతులు సంతోషంలో ఉన్నారు. మిరపలో రకాన్ని అనుసరించి రెండేళ్లతో పోలిస్తే ఈ సారి నాణ్యత ప్రకారం ఒక్కో రకం మిరప రూ.7000 నుంచి రూ.8000 వరకూ పెరిగింది. దీంతో రైతులు ఆశగా ఉన్నారు. మిర్చి ధరలు నేలచూపులు చూడటంతో రెండు ఏళ్లుగా రైతులు నష్టపోయారు. దీంతో ఈసారి మిరప సాగుకు చాలా మంది రైతులు ఆసక్తి చూపించలేదు. దీంతో ఉత్పత్తి తగ్గింది. దీనికి తోడు మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలతో పాటు పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలోనూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. దీంతో మిరప పంట దిగుబడి మరింత తగ్గింది. దీంతో ఈసారి మిరపకు డిమాండ్ పెరుగుతుందని వ్యాపార వర్గాలు చెప్తున్నాయి. డబ్బీ డ్రై మిరపకాయలకు ఎందుకింత డిమాండ్...మరోవైపు డబ్బీ డ్రై మిరపకాయలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. వీటిని కర్ణాటకలోని బ్యాతగిరి ప్రాంతంలో ఎక్కువగా పండిస్తారు. నాణ్యమైన, మంచి రంగును కలిగి ఉంటాయి. తక్కువ కారం, ఎక్కువ సువాసన ఉండటంతో డబ్బీ డ్రై మిరపకాయలకు డిమాండ్ ఎక్కువ.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**అరవిందో జూనియర్ కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు సమావేశం ● కళాశాల చైర్మన్ బత్తుల శంకర్**






**చౌటుప్పల్.ఫిబ్రవరి 14. ప్రభుత్వ సూర్య:** విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అరవిందో జూనియర్ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్ అన్నారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని అరవిందో జూనియర్ కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు సమావే శంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ బత్తుల శంకర్ పాల్గొని ప్రిన్సిపాల్ వల్లమల్ల రాజశేఖర్, డైరెక్టర్స్ చిలువేరు దుర్గయ్య, కట్టెల లింగస్వామి, అధ్యాపక బృందంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్షణాలు ఎంచు కొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.అరవిందో జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎప్పటికీ తోడ్పాటు అందిస్తదని అన్నారు. మంచి క్రమశిక్షణతో కృషి చేస్తే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారన్నారు. మీరు ఉన్నత స్థితిలో ఉంటే తల్లిదండ్రులతోపాటు కళాశాల యాజ మాన్యం, అధ్యాపకులు కూడా చాలా సంతోషిస్తారని అన్నారు. అనంతరం విద్యార్థులు డ్యాన్స్ లతో అలరించి కళాశాలతో వారికున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ వలమల్ల రాజశేఖర్, డైరెక్టర్స్ చిలువేరు దుర్గయ్య, కట్టెల లింగస్వామి, అధ్యాపకులు నాగలక్ష్మి, లింగయ్య, సుధాకర్ రెడ్డి, శివప్రసాద్, బాలరాజు, కళ్యాణి, సువర్ణ, మహేష్, శ్రీవాణి, శ్రీదేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకు అవకాశం కల్పించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు వినతి

## బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ , ఫిబ్రవరి 14:-( ప్రభాత సూర్య)** మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళకు రిజర్వేషన్ చేశారని జనరల్ స్థానంలో బీసీ మహిళకు కేటాయించి బీసీలకు న్యాయం చేయాలని శనివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సమర్పించిన వినతిపత్రంలో బిసి జెఎసి నాయకులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం జనరల్ స్థానంలో అగ్రవర్ణాలకే మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ రెండింటిని అగ్రవర్ణాలకే కేటాయించి బీసీలను మోసం చేశారని జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు న్యాయం జరగాలంటే బీసీలకే మున్సిపల్ చైర్మన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో 48 వార్డులలో సగానికి పైగా బీసీలు గెలుపొందారని, జనాభా దామాషా ప్రకారం బీసీలకు మున్సిపల్ చైర్మన్ ఇవ్వాల్సిందేనని విజ్ఞప్తి చేశారు. గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ బీసీలకు చైర్మన్ అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారన్నారుఆ హామీని నిలబెట్టుకోవాలన్నారు. నలగొండ జిల్లాలో కేవలం ఒకే సామాజిక వర్గానికి చెందినవారు అన్ని పదవులు ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి పదవులు అనుభవిస్తున్నారని కనీసం చైర్మన్ పదవులు బీసీలకు ఇచ్చి సామాజిక న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో బిసి యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ బీసీ యువజన నాయకులు ఎస్పీ నాయుడు రామకృష్ణ నరేష్ రోహిత్ రవి గోపాల్ వెంకటేష్ లవన్ క్రాంతి శేఖర్ రమేష్ రాములు సురేందర్ లక్ష్మీ సుధా అనురాధ జ్యోతి శ్వేత రాధా మహేశ్వరి పాల్గొన్నారు.



# గులాబీ గూటికి ఇద్దరు స్వతంత్ర కౌన్సిలర్లు

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జిఎంఆర్**

**పటాన్చెరు ఫిబ్రవరి 14 ప్రభాత సూర్య:** ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో స్వతంత్ర అభ్యర్థులుగా విజయ సాధించిన ఇద్దరు కౌన్సిలర్లు పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ ఎల్లకొండ రాహుల్ రెడ్డి, ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు కౌన్సిలర్ సార లావణ్యలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో.. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఆకర్షితులై బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజల ఆశీర్వాదం.. కార్యకర్తల కృషితో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.



# తుర్కయంజాల్ ను ఓల్డ్ సిటీతో కలపొద్దు

**శంషాబాద్, రాజేంద్రనగర్ జోన్లతో కలిపి కొత్త కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**తుర్కయంజాల్ అధ్యక్షులు బీజేపీ ఎలిమినేటి నరసింహ రెడ్డి**



**తుర్కయంజాల్, ప్రభాత సూర్య:** అభివృద్ధి, ఆర్థిక ఆదాయం ఉన్న ప్రాంతాలను ఓల్డ్ సిటీలో కలిపి సీఎం రేవంత్ రెడ్డి ఓవైసీ కి తాకట్టు పెడుతున్నారని తుర్కయంజాల్ అధ్యక్షులు బీజేపీ ఎలిమినేటి నరసింహా రెడ్డి అన్నారు.ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని రాగన్నగూడలోని పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలిమినేటి నరసింహా రెడ్డి మాట్లాడుతూ 150 డివిజన్లతో చేసిన కొత్త జిహెచ్ఎంసి లో హిందువులకు తీవ్రని అన్యాయం జరుగుతుందన్నారు.ముస్లిం ప్రాంతాల్లో ఉన్న డివిజన్లు కేవలం 15 నుంచి 20 వేల ఓట్లకు ఒక డివిజన్ చేశారని,అత్యధికంగా ఉన్న హిందూ ప్రాంతాల్లో 50 నుంచి 70 వేలకు డివిజన్లు చేయడం ఏదైతే ఉందో హిందువుల ప్రాతినిధ్యం తగ్గించడానికి ఓవైసీ తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని పేర్కొన్నారు. ఆర్థిక ఆదాయం ఉన్న ప్రాంతాలను తీసుకుపోయి సీఎం రేవంత్ రెడ్డి తమ రాజకీయ స్వలాభం కోసం ఓవైసీ కి తాకట్టు పెడుతున్నారన్నారు. తుర్కయంజాల్ ను ఓల్డ్ సిటీతో కలపడం తో తుర్కయంజాల్ ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు.తక్షణమే పరిసర ప్రాంతాలైన తుర్కయంజాల్, బడంపేట్, మీర్పేట్, తుక్కుగూడ, శంషాబాద్ ప్రాంతాలతో కలిపి కొత్త కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ల,సర్కిల్, జోన్ ల మార్పు విషయంలో స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కొత్త రామ్ రెడ్డి,బచిగళ్ల రమేష్,కొండ్రు పురుషోత్తం,కరాడి అనిల్, కొలను రవీందర్ రెడ్డి,నందగిరి సురేష్, దార వెంకటేష్,అరాని నాగరాజు, కాంచనేని దాసు,సురేష్ సాగర్, జ్ఞానేశ్వర్ చారి,మదన్ తదితరులు పాల్గొన్నారు.



# మహేందర్ రెడ్డి.. మాటల తీరు మార్చుకో...: ప్రభుత్వవిప్ అయిలయ్య.....

**ఆలేరు ఫిబ్రవరి 14 ప్రభాత సూర్య.:** స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ రాజకీయాల్లో దీ=గా నాయకుడు గొంగిడి మహేందర్ రెడ్డి తన మాటల తీరును మార్చుకోవాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల విజయానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే ప్రధాన కారణమనన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నానని తెలిపారు. పట్టణంలో డ్రైనేజ్ సమస్యలు తీవ్ర స్థాయిలో ఉన్నాయని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో ఆలేరు రెవిన్యూ డివిజన్ గా అవుతుందన్నారు.. గొంగిడి మహేందర్ రెడ్డి అహంకార వ్యాఖ్యలు చేయడం మానుకుని ప్రజల తీర్పును గౌరవించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, పట్టణ అధ్యక్షుడు ఎంఎ ఎజాజ్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్, సిపిఎం మండల కార్యదర్శి చెక్క వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, ఎగ్గిడి యాదగిరి, ఆకవరం మోహన్ రావు, ఎండి జైనుద్దీన్, చింతలపాణి శ్రీనివాస్ రెడ్డి, ఆరే ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోరికొప్పుల దంపతులు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా ....



**ఆలేరు ఫిబ్రవరి 14 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ కోరుకుప్పల కిష్టయ్య గ్రామ పదో వార్డు సభ్యురాలు కోర కొప్పుల సావిత్రమ్మ బిఆర్ఎస్ పార్టీకి శనివారం రాజనమా చేశారు. ఈ సందర్భంగా మీడియా ముందు వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా పార్టీలో ఉండి గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు చేస్తున్న ఆరోపణలను తట్టుకోలేక మనస్థాపానికి గురై పార్టీకి రాజీనామా చేస్తున్నామన్నారు. కోమిరెడ్డి జనార్దన్ రెడ్డి పీరియడ్లో కోపరేటివ్ డైరెక్టర్ గా, నీటి సంఘం చైర్మన్ గా, పనిచేశానన్నారు కొంతమంది నాయకులతో టిడిపి పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరమన్నారు. 20 సంవత్సరాలు నుండి పార్టీకి అనేక కార్యక్రమాలు చేస్తూ పార్టీ బలోబితానికి కృషి చేశామన్నారు. పార్టీ కోసం పనిచేసినందుకు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఎంపీటీసీగా అవకాశం ఇచ్చి గెలిపించారన్నారు. అదేవిధంగా గెలిచిన వెంటనే మాజీ వైస్ ఎంపీపీగా పెద్ద పదవి ఇచ్చారన్నారు. పదవి చేసినా అనంతరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నాకు పదవి కట్టబెట్టారన్నారు. పార్టీ ఎప్పుడు నన్ను మోసం చేయలేదన్నారు. కానీ కొందరి నాయకుల వల్ల పార్టీకి రాజానామ చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి ఎప్పుడు ద్రోహం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటినుండి పార్టీకి నాకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

# యాగంటి ఉమామహేశ్వర స్వామికి వెండి కవచం

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 14( ప్రభాత సూర్య ):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కర్నూలు జిల్లా యాగంటిలో శ్రీ ఉమామహేశ్వర స్వామివారికి శనివారం శివరాత్రి పురస్కరించుకొని నారాయణపురం మండల పరిధిలోని చిమిర్యాల గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త దండుగుల నాగేష్ స్వప్న వెండి కవచం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సమక్షంలో దాత దండుగుల నాగేష్ కుటుంబ సభ్యులు ఈ వెండి కవచాన్ని ఆలయ ఈఈఓ పాండురంగారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మహేష్, ప్రధాన అర్చకులు చిన్న స్వామి, ఉమామహేశ్వర నిత్య అన్నదాన సత్రం చైర్మన్ దస్తగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి రహిత పురపాలక సంఘంగా తీర్చి దిద్దండి

## సూర్యాపేట పట్టణాభివృద్ధికి అవిరళ కృషి చేస్తా: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట , ప్రభాత సూర్య:** సూర్యాపేట పురపాలక సంఘాన్నిఅవినీతి రహిత పురపాలక సంఘంగా తీర్చి దిద్దాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు... హితవుపలికారు.గతంలో సూర్యాపేట పురపాలక సంఘంలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలు పునరావృతం కాకుండా నూతన పాలక మండలి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఉద్బోధించారు.నూతనంగా ఎన్నికయిన సూర్యాపేట పురపాలక సంఘం ప్రతినిధులు శనివారం సాయంత్రం హైదరాబాద్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. 48 వార్డులకు గాను 31 స్థానాలలో విజయం సాధించిన కౌన్సిలర్లను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి మీద ఉన్న సూర్యాపేట పట్టణం ఇప్పటివరకు ఊహించిన మేరకు అభివృద్ధి సాధించ లేక పోయిందన్నారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద చూపిన ఆదరణ అనన్య సామాన్యమైనదని,ప్రజలు మనమీద అపారమైన నమ్మకంతో గురుతర బాధ్యత మోపారని వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు పని చేయాలని ఆయన ఉపదేశించారు.జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగా సూర్యాపేట పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.ఎప్పటికప్పుడు పట్టణాభివృద్ధిపై సమీక్షించుకుని ప్రత్యేక ప్రణాళికలు రూపొందించేందుకు కార్యాచరణ పథకాన్ని రూపొందించుకుందమన్నారు.అందుకు సరిపడా నిధులు తెచ్చి సూర్యాపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఏ.ఐ.సి.సి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి,సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,పిసిసి కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు లతో పాటు నూతనంగా ఎన్నికయిన కౌన్సిలర్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.



## విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఇంటిని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణం విద్యానగర్ లో శనివారం ఆంజనేయులు ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది. ఇంట్లోని విలువైన సామాగ్రి దగ్ధమైంది. దీంతో ప్రమాదానికి గురైన ఇంటికి మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 17 వార్డ్ కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి వెళ్లి పరామర్శించారు. జరిగిన నష్టానికి పరిహారం గురించి అధికారులతో మాట్లాడుతానన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సాయం త్వరగా అందే విధంగా చర్య తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట ఆర్ఐ టి. రామకృష్ణ,విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏడెల్లి తిరుపతిరెడ్డి, మన్య కృష్ణమూర్తి, కృష్ణకిషోర్ రెడ్డి, ఇంజం లచ్చిరెడ్డి, గుడిపాటి కృష్ణ శ్రీను నాయక్, ఎండి.రఫీ దానవత్ కిషన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

## 11వ డివిజన్ ప్రజల ఆశీస్సులతో గెలుపు

### కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్




**నల్గొండ ప్రభాత సూర్య :** ఎన్నికల్లో అభ్యర్థులు గెలవడానికి వారి వెనుక ఉండి నడిపించిన నాయకులే అసలైన కారణమని పాలకూరి సుమలత సంతోష్ అన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపోటములపై తన అభిప్రాయాలను పంచుకున్న రాజకీయాల్లో కూడా పోటీ చేసే అభ్యర్థుల కంటే వారిని గెలిపించేందుకు వ్యూహాలు రచించిన నాయకులే గొప్ప అని,అభ్యర్థులను తమ భుజాలపై వేసుకుని, కార్యకర్తలను కలుపుకుంటూ, రాత్రింబవళ్లు కష్టపడి గెలిపించిన 'కింగ్ మేకర్లదే' అసలైన విజయం అని అభిప్రాయపడ్డారు. రాజకీయాలను ఒక చదరంగంతో పోలుస్తూఅభ్యర్థుల గెలుపు వెనుక ఉన్న మేధస్సు, పట్టుదల అంతా నాయకులదేనని ఆయన స్పష్టం చేశారు.?గెలిచిన అభ్యర్థులు తమ వెనుక ఉండి నడిపించిన నాయకత్వాన్ని, వారి కష్టాన్ని మరువకూడదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో ఏఐ ఎఫ్ బి పోటీ చేసిన పాలకూరి సుమలత సంతోష్ శుక్రవారం వెలువడించిన ఫలితాలలో 781 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఈ యొక్క గెలుపును బాధ్యత పెంచిందని, కాలనీలో ఉన్న సమస్యలను, తప్పకుండా కృషి చేస్తానని, నిరంతరం 11వ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా తెలిసిన వెంటనే పరిష్కారం ధ్యేయంగానే పనిచేస్తానని ఈ కార్యక్రమంలో పాలకూరి నాగరాజు గౌడ్, పజ్జూరి శేఖర్ గౌడ్, పజ్జూరి ప్రదీప్, దండంపెల్లి అనిల్, పనస సాయి, చిరంజీవి, బళ్ళు, శివనేని అంజయ్య, వంశి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## 18 వ డివిజన్ ప్రజల ఆశీస్సులతో గెలుపు - కార్పొరేటర్ ఝాన్సీ రాణి నాగరత్నం రాజు



**నల్గొండ ప్రభాత సూర్య :** ఎన్నికల్లో అభ్యర్థులు గెలవడానికి వారి వెనుక ఉండి నడిపించిన నాయకులే అసలైన కారణమని ఆలకుంట్ల ఝాన్సీ రాణి నాగరత్నం రాజ్ అన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపోటములపై తన అభిప్రాయాలను పంచుకున్న రాజకీయాల్లో కూడా పోటీ చేసే అభ్యర్థుల కంటే వారిని గెలిపించేందుకు వ్యూహాలు రచించిన నాయకులే గొప్ప అని,అభ్యర్థులను తమ భుజాలపై వేసుకుని, కార్యకర్తలను కలుపుకుంటూ, రాత్రింబవళ్లు కష్టపడి గెలిపించిన 'కింగ్ మేకర్లదే' అసలైన విజయం అని అభిప్రాయపడ్డారు. రాజకీయాలను ఒక చదరంగంతో పోలుస్తూఅభ్యర్థుల గెలుపు వెనుక ఉన్న మేధస్సు, పట్టుదల అంతా నాయకులదేనని ఆయన స్పష్టం చేశారు.?గెలిచిన అభ్యర్థులు తమ వెనుక ఉండి నడిపించిన నాయకత్వాన్ని, వారి కష్టాన్ని మరువకూడదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో గెలిచారు. ఈ యొక్క గెలుపును బాధ్యత పెంచిందని, కాలనీలో ఉన్న సమస్యలను, తప్పకుండా కృషి చేస్తానని, నిరంతరం 18వ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా తెలిసిన వెంటనే పరిష్కారం ధ్యేయంగానే పనిచేస్తానని ఈ కార్యక్రమంలో పులేందర్, నరసింహ, శివ, పృధ్విరాజ్, రామకృష్ణ, కిషన్ రావు, కళ్యాణి,శ్వేత,రవి తదితరులు పాల్గొన్నారు

## ఐసీడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత కార్యక్రమం






**మిర్యాలగూడ ఫిబ్రవరి 14:-( ప్రభాత సూర్య)** :మిర్యాలగూడ అర్బన్ ఐసీడీఎస్ పిఓ రేఖల మమత ఆదేశాలతో అవంతిపురం జంగాల కాలనీలో, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మిర్యాలగూడలో అంకూర్ మీడియా ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత భారత్(బీవిఆర్బి) 100 రోజుల అవెర్నెస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడబ్ల్యుసి చైర్మన్ చింత కృష్ణయ్య మాట్లాడుతూ బాల్యం అనగా తల్లి గర్భంలో శిశువు దశనుండి 18 సంవత్సరాలు నిండే వరకు భాల్యం అంటారన్నారు. ఆ బాల్యంలో పిల్లలు అందరూ చదువుపైనే శ్రద్ధ చూపాలన్నారు. బాల్యవివాహాలను అరికట్టాలంటే ఒకే ఒక్క ఆయుధం చదువేనని ఆడపిల్లలు అన్నిరంగాలలో ముందుండాలంటే చదువును మధ్యలో ఆపివేయొద్దన్నారు. ఎక్కడైనా ఎవరికైనా బాల్యవివాహాలు జరిపిస్తున్నట్లు తెలిస్తే వెంటనే 1098కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో మైనారిటీ స్కూల్ ప్రిన్సిపల్ అరుణకుమారి, అంకుర్ మీడియా కోఆర్డినేటర్ గౌరీ శంకర్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లీగల్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకన్న,అవంతిపురం సర్పంచ్ సుజాత సురేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ నాగమణి, రాధిక,హెచ్ఎబి మహిళా శక్తి సాధికారత శ్రీదేవి,యువశక్తి యువజన సంఘం ఎన్జీఓ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, ఐసిపిఎస్ రమణి,అంగన్వాడీ టీచర్స్ సువర్ణ వసుమతి అంజలి దేవి సుజిత మైనారిటీ స్కూల్ విద్యార్థినిలు పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు

### మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహణపై

# సబ్ కలెక్టర్ అమిత్ సమీక్ష

**మునిసిపల్ ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ పేరు నమోదు**



మిర్యాలగూడ , ఫిబ్రవరి 14:-( ప్రభాత సూర్య): ఈ నెల 16న మిర్యాలగూడ మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా చేపట్టాల్సిన పనులపై మునిసిపల్ మీటింగ్ హాలులో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం నారాయణ్ అమిత్ మునిసిపల్ అధికారులు, సిబ్బందితో శనివారం సమీక్ష నిర్వహించారు. ఎన్నికను పారదర్శకంగా, పక్కద్బందిగా నిర్వహించాలని ఆయన కోరారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. నూతన మునిసిపల్ కౌన్సిల్ సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని, కౌన్సిలర్లు తొలుత ప్రమాణ స్వీకారం చేస్తారని కమీషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ అమిత్ పర్యవేక్షణలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరుగుతుందని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మున్సిపల్ ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పేరు నమోదు చేయించుకున్నారని ఆయన తెలిపారు. దీంతో కౌన్సిల్ సభ్యుల సంఖ్య 49కి పెరిగింది. కార్యక్రమంలో వేములపల్లి తహసీల్దార్ హేమలత, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ టి.రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ ఎండి. అబ్బాస్, మాస్టర్ ట్రైనర్ బాలు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, టిపిఎస్ కె. అంజయ్య, టీపీబీఓ చరణ్, ఎఇ నవీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జూనియర్ అసిస్టెంట్లు శంకర్, ఎండి. షహబాజ్, పర్యావరణ ఇంజనీర్ శ్వేతలున్నారు.






## ఆధ్యాత్మిక కేంద్రంగా అలరారుతున్న భీరంగూడ గుట్ట.

**శైవక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు.**

**సర్వం సంసిద్ధ చేస్తున్నారు. 15 వందల ఏళ్ల చరిత్ర గలిగిన పుణ్యక్షేత్రం తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతోంది.**

**పటాన్చెరు ఫిబ్రవరి 14 ప్రభాత సూర్య.** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని భీరంగూడ గుట్టపై వెలిసిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో నేటి నుంచి 18 వ తేది వరకు మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాలను నిర్వహించనున్నారు. స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బైసా సుధాకర్ పర్యవేక్షణలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు సర్వం సన్నాహాలు చేస్తున్నారు. ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా భక్తుల తాకిడి పెరగనుండటంతో అందుకు తగినట్టుగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 5 లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ డీసీపీ,డీఎస్ పి సహకారంతో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్, ఈఓ శశిధర్ తెలిపారు..



# మహాశివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం

రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా ఘనంగా ప్రత్యేక పూజలు

1300 సంవత్సరాల నాటి దేవాలయం

365 రోజులు సూర్యాస్తమ సమయంలో స్వామి వారిపై సూర్యకిరణాలు పడేటువంటి మొట్టమొదటి దేవాలయం

సకల అపమృత్యు దోషాలు తొలగించేటువంటి ఏకైక మహా పుణ్యక్షేత్రం ఆమనగల్లు రామలింగేశ్వర స్వామి దేవాలయం

గ్రామంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు







**వేములపల్లి ఫిబ్రవరి 14 ప్రభాత సూర్య న్యూస్:** నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని దేవాలయ కమిటీ తెలిపారు.సుమారు 1300 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ప్రాచీన దేవాలయం ఆధ్యాత్మికంగా మాత్రమే కాకుండా శాస్త్రీయ విశిష్టతతో కూడిన మహా పుణ్యక్షేత్రంగా పేరుగాంచింది. సంవత్సరంలో 365 రోజులు సూర్యాస్తమ సమయంలో స్వామివారిపై నేరుగా సూర్యకిరణాలు పడే విధంగా నిర్మితమైన మొట్టమొదటి దేవాలయంగా ఈ ఆలయం విశేష గుర్తింపు పొందింది.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని విశేష కార్తీక మాస పూజలు, అభిషేకాలు, రుద్రాభిషేకాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటి చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, దేవాలయ అర్చకులు రెంటాల మనీశర్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్లవారుజాము నుంచే స్వామివారికి విశేష అలంకరణతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. అని సకల అభిషేక దోషాలు తొలగించేందుకు భక్తులకు అవకాశం కల్పిస్తూ ప్రత్యేక మహాపూజా విధానాన్ని సిద్ధం చేశామన్నారు. సుమారు 1300 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ పురాతన దేవాలయం భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిందని, 365 రోజుల పాటు నిరంతరం స్వామివారికి నిత్య పూజలు జరుగుతుంటాయని ఆలయ అర్చకులు తెలిపారు. స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు నిర్వహిస్తే విశేష ఫలితం లభిస్తుందని పండితులు పేర్కొన్నారు.ఈ మహోత్సవంలో భాగంగా ఉదయం 5 గంటల స్వామివారికి ప్రతమాభిషేకం9 గంటలకు మహా పుష్పార్చన 10 గంటలకు గ్రామ ఆడపడుచులకు ముగ్గుల పోటీలు సాయంత్రం 6 గంటల నుండి రెండు రోజులపాటు మూడు గ్రామాలలో రాజమండ్రి కళాకారులచే గ్రామోత్సవ మహాసేవ కార్యక్రమం కొనసాగనుంది. అని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



## కాశీవిశ్వనాథ ఆలయంలో బ్రహ్మోత్సవాలు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి14:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రంలోని కాశీవిశ్వనాథ ఆలయంలో శనివారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆంజనేయులు గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో గోపూజ,గణపతి పూజ,రుద్ర హోమం,నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా కాశి విశ్వనాథ ఆలయం శివ నామస్మరణలు,భక్తులతో ఆలయం కిటకిటలాడింది.అనంతరం భక్తులందరికీ నిర్వాహకులు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల లో శివ స్వాములు,గ్రామపెద్దలు,గ్రామ ప్రజలు,మహిళలకు పెద్ద ఎత్తున హాజరై పరమశివున్ని దర్శించుకున్నారు.

## సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ(సైనిక గ్రూప్) ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ...




**ఆలేరు ఫిబ్రవరి 14 ప్రభాత సూర్య.:** 2019 ఫిబ్రవరి 14న పుల్వామ ఉగ్రదాడిలో అసువులు బాసిన జవాన్ అమర జవానులకు నివాళులు అర్పించిన సైనిక యూత్ మోటివేషనల్(సైనిక గ్రూప్).అనుకొని ఉగ్రదాడిలో 40 మంది జవాన్లు చనిపోవడం చాలా బాధాకరమైన విషయం ఈ రోజును బ్లాక్ డే గా భారత్ ప్రకటించింది. ప్రతిఒక్క భారతీయుడు అమరులైన జవాన్ల కుటుంబాలకు సంఘీభావంగా నివాళులు అర్పించి వారిని స్మరించుకోవాలి అని కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ జనరల్ సెక్రటరీ(౧+డూప్లా) బండారి ప్రసాద్ ముదిరాజ్.ఈ కార్యక్రమంలో మంతపురి గ్రామ యువత శ్రీను,ప్రశాంత్,బాబు,వెంకన్న,సాయి,శ్రీపాల్,పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో..బిఆర్ఎస్ లో చేరిన జిన్నారం మున్సిపల్ స్వతంత్ర అభ్యర్థి..



**పటాన్చెరు ఫిబ్రవరి 14,ప్రభాత సూర్య:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన శ్రీలత నాగరాజు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి.. సంక్షేమ పథకాల అమలు కోసం ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. జిన్నారం మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు స్వతంత్ర అభ్యర్థి శ్రీలత నాగరాజు బిఆర్ఎస్ పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని.. నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, రాజ్ కుమార్, మచ్చేందర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



## భక్త రామదాసు 11వ వంశస్థుడు కంచెర్ల వెంకటరమణకు ఘన స్వాగతం



యువ నాయకుడు వడ్ల కిట్టు ఆహ్వానం మేరకు పటాన్ చెరుకు విచ్చేసిన కంచెర్ల వెంకటరమణ.

ఆలయ ధర్మకర్తలు అల్లాని శ్రీనివాస్, అల్లాని జానకి, కంచర్ల వెంకటరమణకు శాలువాలతో సత్కరించరు.


**పటాన్ చెరువు, ఫిబ్రవరి 14, ప్రభాత సూర్య:** సంగారెడ్డి జిల్లా,పటాన్ చెరు పట్టణం లో భక్త రామదాసు వంశస్థుడు, 11వ తరం మనుమడు కంచెర్ల వెంకటరమణ పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పురాతన శ్రీ కోదండ సీతారామ దేవాలయం మరియు జేపీ కాలనీలోని పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కోదండ సీతారామ దేవాలయంలో ఆలయ ధర్మకర్తలు అల్లాని శ్రీనివాస్, అల్లాని జానకి, అర్చకులు శ్రీనివాస్ ఆచార్యులు శాలువాలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పంచముఖి హనుమాన్ దేవాలయంలో కూడా ఆయనకు ఘన స్వాగతం లభించింది. యువ నాయకుడు వడ్ల కిట్టు ఆహ్వానం మేరకు పటాన్ చెరుకు విచ్చేసినట్లు వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ, భద్రాచలంలో శ్రీరామ మందిరాన్ని నిర్మించిన మహాభక్తుడు కంచెర్ల గోపన్న (భక్త రామదాసు) వంశంలో పుట్టడం తనకు గౌరవకారణమని పేర్కొన్నారు. 13 సంవత్సరాల క్రితం హనుమంతుడు బ్రాహ్మణ రూపంలో దర్శనమిచ్చిన తర్వాత ప్రతి మంగళవారం, శనివారం హనుమాన్ చాలీసా పారాయణం చేయించడం తన సంకల్పమని తెలిపారు. తిరుపతిలోని జపాలి హనుమాన్ దేవాలయంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, 108 ప్రదక్షిణలు నిర్వహించినట్లు చెప్పారు. పునర్వసు నక్షత్రం రోజున శ్రీరాముల వారి కళ్యాణం నిర్వహించాలనే కోరిక వ్యక్తం చేస్తూ, ప్రతి హిందూ ఇంటి పైభాగంలో హనుమంతుని పతాకం ఎగరాలని, “జై శ్రీరామ్” నినాదంతో ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచముఖి హనుమాన్ దేవాలయం కమిటీ సభ్యులు బెజూగాం శ్రీనివాస్ గుప్తా,, కొండా మనోహర్, కాలేమ్లా చంద్రశేఖర్, నన్న వరప్రసాద్,బీజేపీ సీనియర్ నాయకుడు అంజి బాబు,ఆనంద్ రెడ్డి, వడ్ల కిట్టు, పవన్ చారీ, హరిశంకర చారీ,మురళిధర్ వర్మ,,రాంచంద్రుడు,శివ యాదవ్, ఓడిఫ్ రవి రామరాజు, కమ్మరి కేశవచారీ, మాణిక్యం చారీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ద్వేషం పుట్టిన చోటే కరుణ మొదలవ్వాలి

బౌద్ధ భిక్షులు బూట్లు లేకుండ నడుస్తున్నారు.

వాళ్ల చేతుల్లో ఆయుధాలు లేవు వాళ్ల నోటిలో నినాదాలు లేవు కానీ వాళ్ల పాదాలే సందేశం



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 14:** వీళ్లు సాధారణంగా విహారాల నుంచి లేదా హింస ద్వేషం చోటుచేసుకున్న ప్రాంతాల దగ్గర నుంచి బయలుదేరుతారుఅర్థం ఒక్కటే ద్వేషం పుట్టిన చోటే కరుణ మొదలవాలి వీళ్ల గమ్యం ఒక నగరం కాదు ఒక ఆలయం కాదు మనుషుల హృదయాలు గ్రామాల గుండా పట్టణాల గుండా దేశాల గుండా నడుస్తూ వాళ్లు ప్రజలకు నిశ్శబ్దంగా చెబుతున్న సందేశం ఇది హింసతో హింస ఆగదు కరుణతోనే శాంతి వస్తుంది వేడి రోడ్లు రాళ్లు గాయపడిన పాదాలు వర్షం,చలి,ఆకలి అయినా వాళ్లు ఆగరు ఎందుకంటే వాళ్ల నమ్మకం మన పాదాల నొప్పి ఈ ప్రపంచంలో ఎవరో ఒకరి బాధను గుర్తు చేస్తే చాలు ఈ పాదయాత్రలో ఎవరినీ ఒప్పించరు ఎవరితోనూ వాదించరు ఎవరిపైనా ద్వేషం చూపరు వాళ్లు చూపేది ఒకటే జీవించి చూపే ధర్మం ఇది పుస్తకాల్లో ఉన్న బోధ కాదు ఇది వేదికలపై చెప్పే ఉపన్యాసం కాదు ఇది నడిచే జీవితంఅహింస,కరుణ,సహనం,త్యాగం ఈ విలువలన్నీ ఒక్కొక్క అడుగులో కనిపిస్తాయి ఈ పాదయాత్ర మనని అడిగే ప్రశ్న చాలా లోతైనదిశాంతి కావాలంటే మనం ఎంతవరకు మారడానికి సిద్ధంగా ఉన్నాం. మన మాటలు మారాలా,మన ఆలోచనలు మారాలా, మన జీవితం మారాలా బూట్లు లేని పాదాలు భారంగా ఉన్న మన హృదయాలకు నెమ్మదిగా శాంతి దారి చూపిస్తున్నాయి.



## కొల్లూరు గ్రామంలో కస్తూరి ఎల్లమ్మ వారి కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ...

**ఆలేరు ఫిబ్రవరి 14 ప్రభాత సూర్య :** కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి కొల్లూరు గ్రామంలో కస్తూరి ఎల్లమ్మ పరామర్శించి వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 50 కిలోల బియ్యం ఆర్థిక సాయం చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్నంది భాస్కర్ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో కొల్లూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, కొల్లూరు సర్పంచ్ జనగాం సుధరణి శ్రీపాల్ రెడ్డి , వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్ ,మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, కొల్లూరు ఉప సర్పంచ్ గాజుల దశరద, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గ్యాదపాక దీప ,వార్డ్ మెంబర్ లు ఎం మస్తాన్ , కాంగ్రెస్ నాయకులు గ్యాదపాక యాదగిరి, గ్యాదపాక మల్లేష్ , గాజుల బాలరాజ్, గ్యాదపాక సుధాకర్, వడ్డెర సంఘం నాయకులు శివరాత్రి లక్ష్మయ్య ,కస్తూరి పెద్ద యాదగిరి, మరియు కొల్లూరు వడ్డెర సంఘం యూత్ కాంగ్రెస్ నాయకులు గాజుల కరుణాకర్ ఎం ఇమ్రాన్ , బరపాటి అర్జున్ , కాంగ్రెస్ కొల్లూరు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి శుభాకాంక్షలు

### కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 14( ప్రభాత సూర్య): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి . సృష్టి లయకారుడైన ఉమా మహేశ్వరుడు అనునిత్యం భక్తులకు కొంగుబంగారంగా నిలిచే సర్వాంతర్యామి. భోళా శంకరుని గా భారతీయ ఆధ్యాత్మిక సామాజిక జీవనంలో పరమశివునిది ప్రత్యేక స్థానం..ప్రాణికోటిని రక్షిస్తూ ,సృష్టి మనుగడకోసం గరళాన్ని మింగిన మహా త్యాగి,ఆది యోగి, గరళకంఠుడు ఆ పరమేశ్వరుడు.. తెలంగాణ ప్రజలకు సుఖశాంతులు ప్రసాదించి, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేలా దీవెనలు అందించాలని ప్రార్థించారు...

## మిర్యాలగూడ మునిసిపాలిటీలో 48 వార్డులకు 25 మంది బీసీ అభ్యర్థుల గెలుపు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 13:- (ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లో వెనుకబడిన తరగతులు 9, గిరిజనులు 2, ఎస్సీలు 3, వార్డుల్లో అదనంగా గెలుపొందారు. మిర్యాలగూడ మున్సిపాలిటిలో బిసిలకు 18 రిజర్వేషన్ కాగా 9జనరల్ వార్డుల నుండి,ఎస్టిలకు 4, ఎస్సీలకు 4 రిజర్వేషన్ కాగా జనరల్ 8వ వార్డు నుండి అంగోతు చక్రపాణి 12వ వార్డు నుండి దీరవత్ స్వప్న, జనరల్ స్థానాల నుండి ఎస్సీలు 34 వార్డు నుండి దైద స్వప్న 35వ వార్డు నుండి దైద సోంసుందర్ 38వార్డు కోడిరేక్క భవాని గెలుపొందారు. మునిసిపల్ 48 వార్డులు కాగా బీసీలు మొత్తం 25, ఎస్సీలు 6, ఎస్టిలు 6 వార్డులకు ప్రాతినిధ్యం పొందారు.

## ఆలేరు బిజెపి కౌన్సిలర్ ని సన్మానించిన కేంద్ర మంత్రి....



**ఆలేరు ఫిబ్రవరి 14 ప్రభాత సూర్య :** కేంద్ర మంత్రి చేతుల మీదుగా బీజేపీ ఆలేరు ఎనిమిదో వార్డు కౌన్సిలర్ బోట్ల సంపత్ కు ఘన సన్మానం భారతీయ జనతా పార్టీ శ్రేణుల మధ్య ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆలేరు మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన బొట్ల సంపత్‌ను సన్మానించారు. పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు ఆయన చేసిన కృషిని ప్రశంసిస్తూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక స్థాయిలో బీజేపీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న నాయకులు పార్టీకి బలమని అన్నారు. ఆలేరు పట్టణంలో బీజేపీకి పెరుగుతున్న ఆదరణకు కృషిశీల నాయకులే కారణమని కొనియాడారు.

## పుల్వామా ఉగ్రదాడుల్లో అమరులైన జవాన్లకు అశ్రునివాళి

### విశ్వహిందూ పరిషత్ మండల శాఖ



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 14( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ మండల శాఖ ఆధ్వర్యంలో 2019 పుల్వామా ఉగ్రదాడిలో అమరులైనటువంటి జవాన్లను స్మరించుకుంటూ వివేకానంద విగ్రహం నుండి స్థానిక చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. తదనంతరం జవాన్లకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా నాయకులు సూరపల్లి శివాజీ మాట్లాడుతూ పుల్వామా ఘటన భారతదేశ చరిత్రలోనే చీకటి అధ్యాయంగా పరిగణిస్తూ దేశ ప్రజలందరూ ఐక్యమత్తంగా ఉండి ఈ ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు ఉప్మాకుల గిరిబాబు మాట్లాడుతూ సిఆర్పిఎఫ్ జవాన్లు తమ విధులు నిర్వహించటానికి వెళ్తున్నప్పుడు అదిల్ అహ్మద్ దారు అనే ఉగ్రవాది సీఆర్పీఎఫ్ జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకొని ఆత్మాహుతి దాడి చేసుకున్నాడు ఈ దుర్మార్గపు ఘటన వల్ల 40 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు అక్కడికక్కడే భరతమాత ఒడిలో అసలు బాసారు అని పేర్కొన్నారు, అదేవిధంగా విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు రాసమల్ల ముత్యాలు మాట్లాడుతూ పుల్వామా దాడి భారతదేశ చరిత్రలోనే చీకటి అధ్యాయమే కాదు ఇది ఒక వంచన దినోత్సవం గా పేరుకుంటూ అదిల్ అహ్మద్ దారు అనే వ్యక్తి భారత దేశంలో పుట్టి భారతీయుడుగా పెరిగి భారతీయ సైనికుల పై ఆత్మహుతి దాడి చేశాడు ఇది తల్లిపాలు తాగి తల్లి రొమ్ముని గుద్దడముగా పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో చిలువేరు సైదులు, సుంకరి శంకర్, కోగురు శ్రవణ్, పట్నం బాలకృష్ణ, నర్సింగ్ కిషోర్, బద్దం శ్రీరాములు, పెద్ద గోని సురేష్, శిఖల మెట్ల సురేష్, ఏలే సుభాష్,బాకారం రాకేష్, బైకని నందు, డాకోజు విగ్నేష్, నేతికార్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# 16న ఏపికి వస్తున్న బిల్‌గేట్స్

(మొదటి పేజీ తరువాయి)

'ఎల్లుండి అమరావతికి బిల్ గేట్స్ వస్తున్నారు. బిల్ గేట్స్‌ను 3 సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత నాదే' అని సగర్వంగా ప్రకటించారు. తొలిసారి హైటెక్ సిటీ (హైదరాబాద్) కోసం, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం గేట్స్‌ను రప్పించానని, ఇప్పుడు సంజీవని పథకం కోసం పిలిపిస్తున్నామని వివరించారు. ఆరోగ్య రంగాన్ని విప్లవాత్మకంగా మార్చే లక్ష్యంతో సంజీవని పథకం రూపొందుతోంది. బిల్ / మెలిండా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఈ పథకం ద్వారా గ్రామీణ ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్, మాతా శిశు సంరక్షణ వంటి అంశాల్లో పురోగతి సాధించాలని ప్రభుత్వం భావిస్తోంది. కాగా, సంజీవని పథకం అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 2025లో ప్రవేశపెట్టిన టెక్నాలజీ ఆధారిత ప్రజా ఆరోగ్య కార్యక్రమం. ఇది రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్'గా మార్చడం, ప్రతి పౌరుడికీ డిజిటల్ హెల్త్ రికార్డులు, ముందస్తు రోగ నిర్ధారణ, ఉచిత, సులభ వైద్య సేవలు అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. డిజిటల్ హెల్త్ రికార్డులు: సంజీవని పథకం కింద ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొ÷ల్/డిజిటల్ హెల్త్ కార్డ్ ఇస్తారు. ఇందులో వైద్య పరీక్షలు, చికిత్స చరిత్ర, ప్రిస్క్రిప్షన్లు, ల్యాబ్ రిపోర్టులు, వ్యాక్సినేషన్ రికార్డులు స్టోర్ అవుతాయి. మొబైల్ ఫోన్ ద్వారా డాక్టర్ అపాయింట్‌మెంట్లు బుక్ చేసుకోవచ్చు. క్యాష్‌లెస్, పేపర్‌లెస్ మాత్రమే కాకుండా తక్షణ సాయం అందుతుంది. ప్రతి కుటుంబానికీ సంవత్సరానికి రూ.2.5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స (యూనివర్సల్ హెల్త్ కవరేజ్). అవసరమైతే ట్రస్ట్ ద్వారా అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్ కోసం రూ.25 లక్షల వరకు సాయం అందించనున్నారు. ముందుగానే రోగాలను గుర్తించడం. ఉదాహరణకు 30 ఏళ్లు దాటిన వారికి, హై-రిస్క్ కేసులకు స్క్రీనింగ్. రాష్ట్రవ్యాప్తంగా 72.73 లక్షల మందికి 42 రకాల వైద్య పరీక్షలు (రక్త పరీక్షలు, డయాబెటిస్, , గుండె సంబంధిత వంటివి) చేస్తారు.ఎఐఆధారిత (స్క్రీనింగ్, పర్సనలైజ్డ్ మెడిసిన్ కార్యక్రమాన్ని బిల్ / మెలిండా గేట్స్ ఫౌండేషన్, టాటా కన్‌స్టలెన్సీ సర్వీసెస్ సహకారంతో అమలు చేస్తున్నారు. ఇది ఆయుష్మాన్ భారత్, హెల్త్ సర్వీసెస్‌తో ఇంటిగ్రేట్ అవుతుంది. అమరావతి రాజధాని ప్రాంతంగా ఉండటంతో.. సంజీవని పథకం ఇక్కడ ప్రధానంగా అమలు చేయాలని చూస్తున్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజిటల్ హెల్త్ రికార్డులు, పర్సనలైజ్డ్ మెడిసిన్ వంటి అంశాలు అమరావతిలో ఫోకస్ చేస్తున్నారు. బిల్ గేట్స్ తన పర్యటనలో (ఫిబ్రవరి 16) అమరావతికి వచ్చి ఈ పథకంపై చర్చలు జరుపుతారు. ఇది అమరావతిని హెల్త్‌కేర్ / టెక్నాలజీ హబ్‌గా మార్చే భాగంగా చూస్తున్నారు. మొదటి పైలట్ ప్రోగ్రాం కుప్పం నియోజకవర్గంలో విజయవంతంగా ప్రారంభమైంది. తర్వాత 2026 జనవరి నుంచి చిత్తూరు జిల్లా మొత్తం అమల్లోకి తెచ్చారు. 2026లో రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా అమలు చేస్తారు. జూలై 2026 నాటికి లక్షల మంది స్క్రీనింగ్ పూర్తి చేసి, ఆరోగ్య భద్రతను బలోపేతం చేయాలనేది ఈ పథకం లక్ష్యం. ఈ పథకం రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తెచ్చే 'గేమ్ ఛేంజర్'గా చెబుతున్నారు.

## రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

### అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం

### ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి14: ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ.1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బేల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. -



## ఫార్ములా ఈ రేస్ లో కీలక పరిణామం..

### ప్రాసిక్యూషన్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

### అర్వింద్ కుమార్ ను విచారణకు పిలుపు

హైదరాబాద్,ఫిబ్రవరి14(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇప్పటి వరకు ఫోన్ ట్యాపింగ్, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలతో తెలంగాణలో రాజకీయాలు హీటెక్కిన విషయం తెలిసిందే. ఫార్ములా ఈ రేసింగ్ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంది. ఇప్పటికే దీనిలో కేటీఆర్ ను పలు మార్లు అధికారులు విచారించారు. తాజాగా.. ఈ కేసులో ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ ను విచారించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఫార్ముల్ ఈ రేసింగ్ లో భారీగా డబ్బులు అడ్డగోలుగా చేతులు మారాయని అవినీతి నిరోధక శాఖ గతంలోనే కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ని విచారణకు గతంలోనే తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతిని ఇచ్చారు. తాజాగా సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్ విషయంలో కేంద్రం అనుమతి ఇచ్చింది. దీంతో ఏసీబీ ఆయనపై కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు సమాయత్తం అవుతుంది. ఈ కేసులో ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డి, ఏ4 , ఏ5గా ఎఫ్ఈవో ప్రతినిధులు ఉన్నారని తుది నివేదికలో స్పష్టం చేసింది. క్విడ్ ప్రో కో జరిగిందని అధికారులు ఆరోపణలు చేశారు. ట్రైపార్టీ అగ్రిమెంట్ కు ముందే బీఆర్ఎస్ కు ఈ బాండ్లు చెల్లించారని ఏసీబీ ఆరోపించింది. కేటీఆర్ సైతం ఇప్పటికే ఫార్ములా ఈ అనే అంశాన్ని ప్రభుత్వం తెర మీదికి తీసుకొస్తున్నారు. ఇప్పటికే నాలుగు సార్లు పిలిచి వాళ్లు చేసింది ఏమీ లేదన్నారు. కేవలం మరోసారి వేధింపులలో భాగంగా పిలవబోతున్నారన్న సమాచారం ఉందన్నారు.

కర్ణాటక కాంగ్రెస్ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. ఇప్పటివరకూ తెర వెనుక సాగిన సీఎం మార్పు చర్చలు ఇప్పుడు బాహాటంగా రోడ్డుపైకి వచ్చాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్థానంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టాలంటూ ఎమ్మెల్యేలు బహిరంగంగా డిమాండ్ చేయడం కన్నడ రాజకీయాల్లో భూకంపాన్ని సృష్టిస్తోంది. తాజా రాజకీయ ప్రకంపనలకు కేంద్ర బిందువు ఎమ్మెల్యేలు ఇక్బాల్ హుస్సేన్, చెన్నరాజ్ హట్టిహోళి. వీళ్లిద్దరూ డీకేకు కేవలం మద్దతు తెలపడమే కాకుండా, హైకమాండ్ ముందున్న లెక్కలను కూడా బయటపెట్టారు. పార్టీ కోసం రక్తం చిందించిన డీకేకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ఇప్పటికే 80 నుండి 90 మంది ఎమ్మెల్యేలు అధిష్టానానికి ఈ మేరకు విజ్ఞప్తి చేసినట్లు ఆయన బహిరంగంగానే వెల్లడించారు. దీనికి మరో ఎమ్మెల్యే చెన్నరాజ్ హట్టిహోళి మరింత బలాన్ని చేకూర్చారు. “80 మంది కాదు, కాంగ్రెస్ నుంచి గెలిచిన మొత్తం 136 మంది ఎమ్మెల్యేలూ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు” అని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు ఏదో యాదృచ్ఛికంగా చేసినవి కావని, సిద్ధరామయ్య క్యాంప్‌కు ఒక స్పష్టమైన హెచ్చరిక లాంటివని రాజకీయ విశ్లేషకులు



## శివకుమార్ పట్టాభిషేకానికి ముహూర్తం ఫిక్స్ ?

భావిస్తున్నారు. 2023 మేలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచీ ఈ సీటుపై గందరగోళం కొనసాగుతూనే ఉంది. ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించిన తర్వాత సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య సీఎం పీఠం కోసం పెద్ద యుద్ధమే జరిగింది. అప్పట్లో ఢిల్లీ పెద్దలు కుదిర్చిన '30 నెలల ఫార్ములా' అంటే రెండున్నరేళ్ల ఒప్పందం ఇప్పుడు డీకే వర్గానికి అస్త్రంగా మారింది. ఆ గడువు ముగియడంతోనే, ఎమ్మెల్యేలు ఇప్పుడు తమ గళాన్ని పెంచారు. సాధారణంగా ఏ పార్టీలోనైనా ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం క్రమశిక్షణారాహిత్యం కిందకు వస్తుంది. కానీ, డీకే శివకుమార్ అనుచరులు ఇంత ధైర్యంగా మాట్లాడుతున్నారంటే దీని వెనుక బలమైన స్కెచ్ ఉంది. సిద్ధరామయ్య ప్రజాకర్షణ ముందు డీకే వెనుకబడిపోకుండా, ఎమ్మెల్యేల బలం తనకే ఉందని నిరూపించుకోవడం దీని వెనుక ఉద్దేశం. సిద్ధరామయ్య తన 'అహింద' ఓటు బ్యాంకుతో పట్టు బిగిస్తుంటే, డీకే తన 'ఒక్కలిగ' సామాజిక వర్గ ఎమ్మెల్యేలను ఏకం చేస్తున్నారు. సిద్ధరామయ్య చుట్టూ ముదురుతున్న ముడా కేసు దర్యాప్తును ఆసరాగా చేసుకుని, నైతికత పేరుతో పదవిని బదిలీ చేయాలని కోరడం కూడా దీని వెనుక వ్యూహం కావచ్చు. ఎమ్మెల్యేలు బహిరంగంగా ప్రకటనలు చేస్తుంటే అధిష్టానం మౌనంగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. సిద్ధరామయ్యను తప్పిస్తే వెనుకబడిన వర్గాలు ఏమౌతాయి? డీకేకు అవకాశం ఇవ్వకపోతే పార్టీకి ఆర్థిక బలం, ట్రబుల్ షూటింగ్ నెరవేరుతుందా? అనే సంకటంలో ఢిల్లీ పెద్దలు ఉన్నారు. మొత్తానికి ఎమ్మెల్యేల బహిరంగ వ్యాఖ్యలు కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు కేవలం ఊహాగానం కాదు, ఒక కార్యాచరణ అని స్పష్టం చేస్తోంది. డీకే శివకుమార్ వ్యూహాత్మకంగా తన అనుచరుల ద్వారా పావులు కదుపుతున్నారు. త్వరలోనే తనకు పట్టాభిషేకం ఖాయమనే ఆలోచనలో డీకే ఉన్నారు. ఆయన అనుచరుల తాజా వ్యాఖ్యలు ఇందుకు బలం చేకూరుస్తున్నాయి. హైకమాండ్ పైన ఒత్తిడి తీసుకురావడం ద్వారా తమ పంచాన్ని నెగ్గించుకోవాలనుకుంటున్నారు. మరి సిద్ధరామయ్య ఈ ఎమ్మెల్యేల అస్త్రం నుండి తన కుర్చీని ఎలా కాపాడుకుంటారో చూడాలి.

## మీనాక్షి తెలంగాణ ఇన్ ఛార్జిగా ఉన్నారా



తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ లో జరుగుతున్న వ్యవహారాలను పట్టించుకోవడం లేదనిపిస్తోంది. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వివిధ చోట్ల రెబెల్స్ నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ ఎలాంటి చర్యలకు ఆమె దిగడం లేదు. పార్టీ పరంగా తీసుకోవాల్సిన నిర్ణయాల విషయంలో మీనాక్షి నటరాజన్ నానుస్తున్నారని అన్నారు. కనీసం మీనాక్షి నటరాజన్ రాష్ట్ర పార్టీలో జరుగుతున్న పరిణామాలను హైకమాండ్ కు అసలు చెబుతున్నారా? లేదా? అన్న అనుమానం కూడా ఉంది. ఆమె ఏదో ఇన్ ఛార్జిగా ఉన్నట్లే ఉంటున్నారు తప్పించి ఎలాంటి కఠిన నిర్ణయాల వంటి జోలికి వెళ్లడం లేదు. దీనిని అలుసుగా తీసుకుని కాంగ్రెస్ నేతలు కొందరు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయిమీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీ కోటరీలో వ్యక్తి అంటారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగా నడుచుకుంటారనే ఆమెను తెలంగాణ వ్యవహారాల ఇన్ ఛార్జిగా నియమించారు. మీనాక్షి నటరాజన్ చాలా సింపుల్ గా ఉంటారు. గతంలో ఇన్ ఛార్జుల మాదిరిగా మీనాక్షి పార్టీ బలోపేతానికి తప్పించి మరే ఆలోచన చేయరు. తెలంగాణకు వస్తే హంగు ఆర్భాటాలను కూడా ప్రదర్శించరు. స్టార్ హోటల్స్ బస చేయరు. అలాగే ఏ స్థాయి నేత ఫోన్ చేసిన వెంటనే రెస్పాండ్ అవుతారు. అలాంటి మీనాక్షి నటరాజన్ గత కొద్ది రోజుల నుంచి తెలంగాణ కాంగ్రెస్ లో జరుగుతున్న పరిణామాలపై ఆమె స్పందించకపోవడం, పార్టీ అగ్ర నాయకత్వానికి కూడా తెలియజేయకపోవడంపైనే ఇప్పుడు గాంధీ భవన్ లో చర్చ జరుగుతుంది. మున్సిపల్ ఎన్నికలకుసంబంధించి కానీ, పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలకు సంబంధించి అసలు పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళుతున్నారా? లేదా? అన్న అనుమానం కూడా నేతల్లో ఉంది. జీవన్ రెడ్డి వ్యవహారం తీసుకుంటేఅది వెంటనే హైకమాండ్ కు చేరవేయాలి. ఆయన దశాబ్దాలుగా పార్టీలో ఉన్న నేత అని మీనాక్షికి తెలుసు. కనీసం ఆయన వద్దకు వెళ్లి మాట్లాడే ప్రయత్నం కూడా మీనాక్షి చేయలేదు.

పార్లమెంట్ బడ్జెట్ తొలిదశ సమావేశాలు ముగిసాయి. యధావిధిగా రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ ప్రసంగం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం వంటివన్నీ యథాలాపంగా ముగించేశారు. నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లుగా.. ఈ సమావేశాలను కూడా మొక్కుబడిగానే ముగించేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో పెద్దగా మెరుపేలమీ లేవు. ప్రభుత్వం చెబుతన్నదే చర్వితచరణంగా చెబుతున్నారు. ఇకపోతే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ఒకటి ఈ సమావేశాల్లో ప్రధాన అంశంగా మారింది. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన ప్రతిపక్షం ఆరోపణగా ఉంది. స్పీకర్, ప్రబుత్వానికి సంబంధించినంత వరకు ఇదో మరక లాంటిదే. చరిత్రలో ఫలానా స్పీకర్ తీరుపై అవిశ్వాసం పెట్టారని గుర్తుండిపోతుంది. నిజానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలోనే అనేక విషయాలు ప్రస్తావనకు వస్తాయి. పాలకపక్షాన్ని విపక్షాలు నిలదీస్తాయి. విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. అలాగే అవకాశం వచ్చేలా విపక్షం కూడా వ్యవహరించడం లేదు. చర్చ జరిగితే ప్రజల సమస్యలు దేశానికి తెలిసేవి. కానీ మొక్కుబడి సమావేశాలు సాగుతున్న తీరు దురదృష్టకరం. రాష్ట్రపతి ప్రసంగంపై మళ్లించడానికి పాలకపక్షం చేస్తున్న ప్రయత్నాలు ఎంతోకాలం సాగవని గుర్తించాలి. అమెరికాతో ఒప్పందం కావచ్చు, యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందం కావచ్చు.. పార్లమెంటు చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ సాగాలి. కానీ అలా సాగడం లేదు. అధికార పార్టీ నేతలు అడుగడుగునా రాహుల్ గాంధీ నిలదీసి ప్రశ్నిస్తున్నారు. దానిబదులు అతను ఏం చెబుతాడో తెలుసుకుంటే బాగుండేది. రాహుల్ గాంధీ ఇస్తున్న వాయిదా తీర్మానాలు ఎలాగూ చర్చకు రావడం లేదు. కనీసం అంటే.. ఇక్కడి చిన్న, సన్నకారు వ్యవసాయదారుల్ని, వ్యాపారుల్ని రోడ్డున పడేయడమేనని అంటున్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు పార్లమెంట్ చర్చల ద్వారా పరిష్కారం చూపాల్సి ఉంది. అమెరికాతో వాణిజ్య ఒప్పంద నిర్ణయం చిన్నవిషయం కాదు. ఇది కేవలం మోడీకి సంబంధించినది అస్సలే కాదు. పార్లమెంటును విశ్వాసం తీసుకోవాల్సింది. కీలకమైన విషయాల్లో ఈ దేశ పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం అవసరం. కానీ అలా జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కోసం రష్యాతో చమురు కొనుగోళ్ల



## ఎన్నికలంటే....డబ్బునోళ్ల దందా !

రాజ్యసభలోనే ప్రధాని సమాదానం చెప్పి సరిపుచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చాక విపక్షాల సమస్యలను ఆకళింపు చేసుకోవడమో లేదా, వారినుంచి చర్చను ఆహ్వానించడమో జరగడం లేదు. అర్థవంతమైన చర్చలను చూసి పార్లమెంట్ ఎన్నో ఏళ్లు గడిచి పోతున్నాయి. పార్లమెంటుకు ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రసంగానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే విపక్షనేతను పార్లమెంట్‌కు అనర్హుడిని చేయాలని బిజెపి సభ్యుడు కూడా ప్రతిపాదించడం కేవలం కక్షసాధింపు చర్యగానే చూడాలి. తమ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి, వాటి నుంచి ప్రజల దృష్టిని మరో విధంగా చర్చకు తీసుకునే అవకాశం గురించి రాహుల్ ఆలోచించడం లేదు. ఒకవేళ సమస్యలపై సిరయస్‌గానే చర్చ జరగాల్సి ఉంటే అందుకు అనేక రకాల మార్గాలు ఉన్నాయి. రూల్స్ పొజిషన్ ఉంది. అలా చర్చను కోరే అవకాశం సులువు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేర నడుస్తున్న ప్రహసనంలో ఏం జరిగిందో దేశ ప్రజలకు తెలియాలి. అమెరికా మధ్యంతర ఒప్పందం కారణంగా దాని ప్రభావం మనదేశ రైతాంగంపై పడుతుందన్న భావన ఉంది. అలాంటిదేమీ లేదని పాలకవర్గం చెబుతోంది. అవే విషయం పార్లమెంట్ వేదికగా చెప్పివుంటే బాగుండేది. దేశ ఉత్పత్తులపై సుంకాన్ని జీరో శాతానికి తేవడం తగ్గించినా అమెరికా మనల్ని పాకిస్తాన్‌తో సమానంగా చూడడం దురదృష్టకరం. ఇప్పుడు ప్రధానిగా ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మోడీపై ఉంది. అనేక సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించాలి. ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలి. దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నట్లు వస్తున్న ఆరోపణలకు సవివరమైన సమాధానం రావాల్సి ఉంది. అప్పుడే పార్లమెంట్‌కు విలువ ఉంటుంది. ఇందుకు తాము అనుగుణంగా ఉన్నామా లేమా అన్నది ఇరుపక్షాలు బేరీజు వేసుకోవాల్సి సమయం కూడా.

## రేవంత్ వర్సెస్ రాజగోపాల్

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు మునుగోడు ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం లేపుతున్నాయి. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మంత్రి పదవి కోసం రెండేళ్లుగా సర్వ శక్తులు ఒడ్డుతున్న వార్తల్లోకెక్కడం కొత్తేమి కాదు. సమయం దొరికినప్పుడల్లా మంత్రి పదవి ఇవ్వాలంటూ సీఎం ను, అధిష్టానాన్ని టార్గెట్ చేసే ఆ ఎమ్మెల్యే ఇప్పుడు నేరుగా సీఎం కుర్చీ పై కన్నేశారు. ఓ మెట్టు పైకెక్కి 'పులివెందులలో రాజశేఖర్ రెడ్డి ఎట్లనో మునుగోడులో రాజగోపాల్ రెడ్డి అట్లా...!! అంటూ తన నియోజకవర్గంలో స్పీచ్ లుమొదలు పెట్టారు. ఇది కేవలం ఉపమానం కాదు. మంత్రి పదవి ఇవ్వడం మాట ఇచ్చారు, మాట నిలబెట్టాలి, కపోతే నా టార్గెట్ మారదు. డైరెక్ట్ సీఎం చైర్ వైపే అంటూ అల్టిమేటం జారీ చేశారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ఎవరిని ఉద్దేశించి చేశారు!. నేరుగా సీఎం రేవంత్ రెడ్డి కుర్చీ కే ఎసరు పెట్టారా అన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో ఓపెన్గానే నడుస్తోంది. ఒకవైపు రేవంత్ రెడ్డి అధికార సమతుల్యతలు కేబినెట్ బ్యాలెన్స్, సామాజిక సమీకరణలు, మరోవైపు రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత బలం, నియోజకవర్గంపై సంపూర్ణ పట్టు ఇతర అంశాల సంకేతాలు రాజగోపాల్ రెడ్డి మాటల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొత్తానికి, మునుగోడు నుంచి వచ్చిన ఈ గర్జన కాంగ్రెస్లో నిశ్శబ్దాన్ని చెదరగొట్టింది. ఇది లేక రేవంత్ జం రాజగోపాల్ రెడ్డి పవర్ పాలిటిక్స్ తో కొత్త అధ్యాయం మొదలవుతుందా? రాబోయే రోజుల్లో ఈ 'చేతి పట్టు'తుఫాన్ గా మారుతుందా?.. మంత్రి పదవి తో ఆగుతుందా వేచి చూడాలి.

**కీలక పదవులను భర్తీతో పాటు క్యాబినెట్ విస్తరణ చేయనున్నారా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఎన్నికలకు ముందు ఆ తర్వాత నేతలకు ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి పదవులతో పాటు కార్పొరేషన్ పదవులు కట్టబెట్టాలని భావిస్తున్నారట. అయితే కొందరు తమకు పదవులు ఇవ్వకపోతే ఊరుకునేది లేదని అల్టిమేటం జారీ చేస్తున్నారట.**

ఇంకొందరు అయితే తమకు పదవులు ఇవ్వకపోయినా సరే, కానీ వేరే పార్టీ నుంచి వచ్చిన వలస నేతలకు పోస్టులు ఇవ్వొద్దని అగ్రనేతలకు తేల్చి చెబుతున్నారట. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కాంగ్రెస్ పార్టీలో పదవుల జాతర స్టార్ట్ కానుందట. క్యాబినెట్‌లో మిగిలిన రెండు మంత్రి పదవులతో పాటు పలు కీలకమైన కార్పొరేషన్ పదవులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోందట. మరోవైపు కులసంఘాల కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీపై కూడా ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే మున్సిపల్ ఎన్నికల కోడ్ ఉన్నవారికి గతంలో హామీ ఇచ్చినవారికి అమాత్య పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు నేతలు. ఇక బీసీ వర్గం నుంచి కూడా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేరు ప్రధానంగా చర్చకు వస్తున్నా..విప్ ఆది శ్రీనివాస్, మహిళా కమిషన్ ఛైర్మన్ కేవలం ఏడాదిన్నర మాత్రమే పదవిలో కొనసాగారు. కమిషన్ పదవీకాలం ఐదేళ్లు కాగా.. మూడున్నరేళ్లు ఈ పదవిలో ఉన్న సునీతా లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో రాజీనామా



## క్యాబినెట్ విస్తరణ చేయనున్నారా?

రావడంతో పదవుల భర్తీకి బ్రేకులు పడ్డట్లు చెప్పుకుంటున్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులు భర్తీ చేస్తామని చెబుతున్నారట ప్రభుత్వ పెద్దలు. క్యాబినెట్ బెర్తుల కోసం హస్తం పార్టీలో హెవీ కాంపిటేషన్ ఉంది. సామాజిక వర్గాల వారీగా అమాత్య యోగం కోసం పోటీ పడుతున్నారు నేతలు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఇక రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి గట్టి పట్టుబడుతున్నారు. ఢిల్లీకి వెళ్లి పార్టీ అధిష్టానానికి విన్నవించుకున్నారు. ఇంతలో సీఎం రేవంత్ రెడ్డి పరిగి సభలో చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని మున్సిపల్ శాఖ మంత్రిని చేస్తానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్ ఫ్లోలో అలా మాట్లాడారా లేక రంజిత్‌రెడ్డిని మంత్రి చేయబోతున్నారా అనేది డిస్కషన్ పాయింట్‌గా మారింది. ఈ క్రమంలోనే వలస వచ్చిన నేతలకు కాకుండా..పార్టీలో ముందు నుంచి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వంటి వారు పోటీ పడుతున్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే ప్రభుత్వం భర్తీ చేయాల్సిన కీలక పదవుల్లో మహిళా కమిషన్ ఒకటి. మహిళా కమిషన్ ఛైర్మన్‌తో పాటు సభ్యులుగా..కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కీలకంగా వ్యవహరించిన మహిళలకే అవకాశం ఇవ్వాలని హస్తం పార్టీ మహిళా నేతలు కోరుతున్నారు. అయితే ఈ పదవిని ప్రస్తుత జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఇవ్వబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది గ్రేటర్ మేయర్ విజయలక్ష్మీ పదవీకాలం ముగుస్తుంది. ఆ త్వరాత ఎన్నికల కోడ్ ముగియగానే విజయలక్ష్మికి మహిళా కమిషన్ ఛైర్మన్ పదవి కట్టబెట్టబోతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై మహిళా కాంగ్రెస్ నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతగానో కష్టపడిన తమను కాదని వేరే పార్టీలో పదవులు అనుభవించిన వారికి మహిళా కమిషన్ లాంటి కీలక పదవి ఇవ్వడం సరైన పద్ధతి కాదని పార్టీ పెద్దల దగ్గర గోడును వెళ్లబోసుకున్నారట. వాస్తవానికి ఇప్పటివరకు పనిచేసిన చేశారు. దీంతో మిగిలిన ఏడాదిన్నర కోసమే నేరెళ్ల శారదకు అవకాశం ఇచ్చారు. ఏడాదిన్నర కాలం కూడా సమర్థవంతంగా పనిచేశారన్న పేరు కూడా తెచ్చుకున్నారు. దీంతో ఆమెకు ఎక్స్‌టెన్షన్ ఖాయమనే అంతా భావించారు. అయితే కేకే కూతురు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మీ పదవీకాలం ఈ నెల ముగుస్తుండడంతో ఆమెకు మహిళా కమిషన్ ఛైర్మన్ పోస్టు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసమే ఇప్పటివరకు శారదకు ఎక్స్ టెన్షన్ ఇవ్వకుండా..కొత్త వారితో భర్తీ చేయకుండా ఆపారన్న టాక్ నడుస్తోంది. దీనిపై ఒరిజినల్ కాంగ్రెస్ మహిళా నేతల్లో అసహనం వ్యక్తం అవుతోంది. డిమాండ్లు, అభ్యంతరాలు, ఆశావహులు ఈక్వేషన్స్ ఎలా ఉన్నా..మార్చి ఫస్ట్ వీక్‌లో కాంగ్రెస్ పార్టీలో పదవుల పందేరం మాత్రం పక్కా అన్న టాక్ వినిపిస్తోంది. అయితే పదవుల పందేరంలో ఒరిజినల్ కాంగ్రెస్ వర్సెస్ కొత్త కాంగ్రెస్ నేతల్లో ఎవరి ఆశలు నెరవేరుతాయో చూడాలి మరి.

ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక


## శివకుమార్ పట్టాభిషేకానికి ముహూర్తం ఫిక్స్ ?

కర్ణాటక కాంగ్రెస్ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. ఇప్పటివరకూ తెర వెనుక సాగిన సీఎం మార్పు చర్చలు ఇప్పుడు బాహాటంగా రోడ్డుపైకి వచ్చాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్థానంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టాలంటూ ఎమ్మెల్యేలు బహిరంగంగా డిమాండ్ చేయడం కన్నడ రాజకీయాల్లో భూకంపాన్ని సృష్టిస్తోంది. తాజా రాజకీయ ప్రకంపనలకు కేంద్ర బిందువు ఎమ్మెల్యేలు ఇక్బాల్ హుస్సేన్, చెన్నరాజ్ హట్టిహోలి. వీళ్లిద్దరూ డీకేకు కేవలం మద్దతు తెలపడమే కాకుండా, హైకమాండ్ ముందున్న లెక్కలను కూడా బయటపెట్టారు. పార్టీ కోసం రక్తం చిందించిన డీకేకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ఇప్పటికే 80 నుండి 90 మంది ఎమ్మెల్యేలు అధిష్టానానికి ఈ మేరకు విజ్ఞప్తి చేసినట్లు ఆయన బహిరంగంగానే వెల్లడించారు. దీనికి మరో ఎమ్మెల్యే చెన్నరాజ్ హట్టిహోలి మరింత బలాన్ని చేకూర్చారు. “80 మంది కాదు, కాంగ్రెస్ నుంచి గెలిచిన మొత్తం 136 మంది ఎమ్మెల్యేలూ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు” అని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు ఏదో యాదృచ్ఛికంగా చేసినవి కావని, సిద్ధరామయ్య క్యాంప్‌కు ఒక స్పష్టమైన హెచ్చరిక లాంటివని రాజకీయ విశ్లేషకులు



భావిస్తున్నారు. 2023 మేలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచీ ఈ సీటుపై గందరగోళం కొనసాగుతూనే ఉంది. ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించిన తర్వాత సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య సీఎం పీఠం కోసం పెద్ద యుద్ధమే జరిగింది. అప్పట్లో ఢిల్లీ పెద్దలు కుదిర్చిన ’30 నెలల ఫార్ములా’ అంటే రెండున్నరేళ్ల ఒప్పందం ఇప్పుడు డీకే వర్గానికి అస్త్రంగా మారింది. ఆ గడువు ముగియడంతోనే, ఎమ్మెల్యేలు ఇప్పుడు తమ గళాన్ని పెంచారు. సాధారణంగా ఏ పార్టీలోనైనా ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం క్రమశిక్షణారాహిత్యం కిందకు వస్తుంది. కానీ, డీకే శివకుమార్ అనుచరులు ఇంత ధైర్యంగా మాట్లాడుతున్నారంటే దీని వెనుక బలమైన స్కెచ్ ఉంది. సిద్ధరామయ్య ప్రజాకర్షణ ముందు డీకే వెనుకబడిపోకుండా, ఎమ్మెల్యేల బలం తనకే ఉందని నిరూపించుకోవడం దీని వెనుక ఉద్దేశం. సిద్ధరామయ్య తన ‘అహింద’ ఓటు బ్యాంకుతో పట్టు బిగిస్తుంటే, డీకే తన ‘ఒక్కలిగ’ సామాజిక వర్గ ఎమ్మెల్యేలను ఏకం చేస్తున్నారు. సిద్ధరామయ్య చుట్టూ ముదురుతున్న ముడా కేసు దర్యాప్తును ఆసరాగా చేసుకుని, నైతికత పేరుతో పదవిని బదిలీ చేయాలని కోరడం కూడా దీని వెనుక వ్యూహం కావచ్చు. ఎమ్మెల్యేలు బహిరంగంగా ప్రకటనలు చేస్తుంటే అధిష్టానం మౌనంగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. సిద్ధరామయ్యను తప్పిస్తే వెనుకబడిన వర్గాలు ఏమౌతాయి? డీకేకు అవకాశం ఇవ్వకపోతే పార్టీకి ఆర్థిక బలం, ట్రబుల్ షూటింగ్ నెరవేరుతుందా? అనే సంకటంలో ఢిల్లీ పెద్దలు ఉన్నారు. మొత్తానికి ఎమ్మెల్యేల బహిరంగ వ్యాఖ్యలు కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు కేవలం ఊహాగానం కాదు, ఒక కార్యాచరణ అని స్పష్టం చేస్తోంది. డీకే శివకుమార్ వ్యూహాత్మకంగా తన అనుచరుల ద్వారా పావులు కదుపుతున్నారు. త్వరలోనే తనకు పట్టాభిషేకం ఖాయమనే ఆలోచనలో డీకే ఉన్నారు. ఆయన అనుచరుల తాజా వ్యాఖ్యలు ఇందుకు బలం చేకూరుస్తున్నాయి. హైకమాండ్ పైన ఒత్తిడి తీసుకురావడం ద్వారా తమ పంచాన్ని నెగ్గించుకోవాలనుకుంటున్నారు. మరి సిద్ధరామయ్య ఈ ఎమ్మెల్యేల అస్త్రం నుండి తన కుర్చీని ఎలా కాపాడుకుంటారో చూడాలి.

## మీనాక్షి తెలంగాణ ఇన్ ఛార్జిగా ఉన్నారా



తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ లో జరుగుతున్న వ్యవహారాలను పట్టించుకోవడం లేదనిపిస్తోంది. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వివిధ చోట్ల రెబెల్స్ నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ ఎలాంటి చర్యలకు ఆమె దిగడం లేదు. పార్టీ పరంగా తీసుకోవాల్సిన నిర్ణయాల విషయంలో మీనాక్షి నటరాజన్ నానుస్తున్నారని అన్నారు. కనీసం మీనాక్షి నటరాజన్ రాష్ట్ర పార్టీలో జరుగుతున్న పరిణామాలను హైకమాండ్ కు అసలు చెబుతున్నారా? లేదా? అన్న అనుమానం కూడా ఉంది. ఆమె ఏదో ఇన్ ఛార్జిగా ఉన్నట్లే ఉంటున్నారు తప్పించి ఎలాంటి కఠిన నిర్ణయాల వంటి జోలికి వెళ్లడం లేదు. దీనిని అలుసుగా తీసుకుని కాంగ్రెస్ నేతలు కొందరు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయిమీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీ కోటరీలో వ్యక్తి అంటారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగా నడుచుకుంటారనే ఆమెను తెలంగాణ వ్యవహారాల ఇన్ ఛార్జిగా నియమించారు. మీనాక్షి నటరాజన్ చాలా సింపుల్ గా ఉంటారు. గతంలో ఇన్ ఛార్జుల మాదిరిగా మీనాక్షి పార్టీ బలోపేతానికి తప్పించి మరే ఆలోచన చేయరు. తెలంగాణకు వస్తే హంగు ఆర్భాటాలను కూడా ప్రదర్శించరు. స్టార్ హోటల్స్ బస చేయరు. అలాగే ఏ స్థాయి నేత ఫోన్ చేసిన వెంటనే రెస్పాండ్ అవుతారు. అలాంటి మీనాక్షి నటరాజన్ గత కొద్ది రోజుల నుంచి తెలంగాణ కాంగ్రెస్ లో జరుగుతున్న పరిణామాలపై ఆమె స్పందించకపోవడం, పార్టీ అగ్ర నాయకత్వానికి కూడా తెలియజేయకపోవడంపైనే ఇప్పుడు గాంధీ భవన్ లో చర్చ జరుగుతుంది. మున్సిపల్ ఎన్నికలకుసంబంధించి కానీ, పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలకు సంబంధించి అసలు పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళుతున్నారా? లేదా? అన్న అనుమానం కూడా నేతల్లో ఉంది. జీవన్ రెడ్డి వ్యవహారం తీసుకుంటేఅది వెంటనే హైకమాండ్ కు చేరవేయాలి. ఆయన దశాబ్దాలుగా పార్టీలో ఉన్న నేత అని మీనాక్షికి తెలుసు. కనీసం ఆయన వద్దకు వెళ్లి మాట్లాడే ప్రయత్నం కూడా మీనాక్షి చేయలేదు.

## ఎన్నికలంటే....డబ్బునోళ్ల దండా !

పార్లమెంట్ బడ్జెట్ తొలిదశ సమావేశాలు ముగిసాయి. యధావిధిగా రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ ప్రసంగం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం వంటివన్నీ యథాలాపంగా ముగించేశారు. నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లుగా.. ఈ సమావేశాలను కూడా మొక్కుబడిగానే ముగించేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో పెద్దగా మెరుపేలమీ లేవు. ప్రభుత్వం చెబుతన్నదే చర్విత చరణంగా చెబుతున్నారు. ఇకపోతే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ఒకటి ఈ సమావేశాల్లో ప్రధాన అంశంగా మారింది. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన ప్రతిపక్షం ఆరోపణగా ఉంది. స్పీకర్, ప్రభుత్వానికి సంబంధించినంత వరకు ఇదో మరక లాంటిదే. చరిత్రలో ఫలానా స్పీకర్ తీరుపై అవిశ్వాసం పెట్టారని గుర్తుండిపోతుంది. నిజానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలోనే అనేక విషయాలు ప్రస్తావనకు వస్తాయి. పాలకపక్షాన్ని విపక్షాలు నిలదీస్తాయి. విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. అలాగే అవకాశం వచ్చేలా విపక్షం కూడా వ్యవహరించడం లేదు. చర్చ జరిగితే ప్రజల సమస్యలు దేశానికి తెలిసేవి. కానీ మొక్కుబడి సమావేశాలు సాగుతున్న తీరు దురదృష్టకరం. రాష్ట్రపతి ప్రసంగంపై మల్లించడానికి పాలకపక్షం చేస్తున్న ప్రయత్నాలు ఎంతోకాలం సాగవని గుర్తించాలి. అమెరికాతో ఒప్పందం కావచ్చు, యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందం కావచ్చు.. పార్లమెంటు చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ సాగాలి. కానీ అలా సాగడం లేదు. అధికార పార్టీ నేతలు అడుగడుగునా రాహుల్ గాంధీ నిలదీసి ప్రశ్నిస్తున్నారు. దానిబదులు అతను ఏం చెబుతాడో తెలుసుకుంటే బాగుండేది. రాహుల్ గాంధీ ఇస్తున్న వాయిదా తీర్మానాలు ఎలాగూ చర్చకు రావడం లేదు. కనీసం అంటే.. ఇక్కడి చిన్న, సన్నకారు వ్యవసాయదారుల్ని, వ్యాపారుల్ని రోడ్డున పడేయడమేనని అంటున్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు పార్లమెంట్ చర్చల ద్వారా పరిష్కారం చూపాల్సి ఉంది. అమెరికాతో వాణిజ్య ఒప్పంద నిర్ణయం చిన్నవిషయం కాదు. ఇది కేవలం మోడీకి సంబంధించినది అస్సలే కాదు. పార్లమెంటును విశ్వాసం తీసుకోవాల్సింది. కీలకమైన విషయాల్లో ఈ దేశ పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం అవసరం. కానీ అలా జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కోసం రష్యాతో చమురు కొనుగోళ్ల



రాజ్యసభలోనే ప్రధాని సమాదానం చెప్పి సరిపుచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చాక విపక్షాల సమస్యలను ఆకళింపు చేసుకోవడమో లేదా, వారినుంచి చర్చను ఆహ్వానించడమో జరగడం లేదు. అర్థవంతమైన చర్చలను చూసి పార్లమెంట్ ఎన్నో ఏళ్లు గడిచి పోతున్నాయి. పార్లమెంటుకు ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రసంగానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే విపక్షనేతను పార్లమెంట్‌కు అనర్హుడిని చేయాలని బిజెపి సభ్యుడు కూడా ప్రతిపాదించడం కేవలం కక్షసాధింపు చర్యగానే చూడాలి. తమ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి, వాటి నుంచి ప్రజల దృష్టిని మరో విధంగా చర్చకు తీసుకునే అవకాశం గురించి రాహుల్ ఆలోచించడం లేదు. ఒకవేళ సమస్యలపై సిరయస్‌గానే చర్చ జరగాల్సి ఉంటే అందుకు అనేక రకాల మార్గాలు ఉన్నాయి. రూల్స్ పొజిషన్ ఉంది. అలా చర్చను కోరే అవకాశం సులువు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేర నడుస్తున్న ప్రహసనంలో ఏం జరిగిందో దేశ ప్రజలకు తెలియాలి. అమెరికా మధ్యంతర ఒప్పందం కారణంగా దాని ప్రభావం మనదేశ రైతాంగంపై పడుతుందన్న భావన ఉంది. అలాంటిదేమీ లేదని పాలకవర్గం చెబుతోంది. అవే విషయం పార్లమెంట్ వేదికగా చెప్పివుంటే బాగుండేది. దేశ ఉత్పత్తులపై సుంకాన్ని జీరో శాతానికి తేవడం తగ్గించినా అమెరికా మనల్ని పాకిస్తాన్‌తో సమానంగా చూడడం దురదృష్టకరం. ఇప్పుడు ప్రధానిగా ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మోడీపై ఉంది. అనేక సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించాలి. ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలి. దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నట్లు వస్తున్న ఆరోపణలకు సవివరమైన సమాధానం రావాల్సి ఉంది. అప్పుడే పార్లమెంట్‌కు విలువ ఉంటుంది. ఇందుకు తాము అనుగుణంగా ఉన్నామా లేమా అన్నది ఇరుపక్షాలు బేరీజు వేసుకోవాల్సి సమయం కూడా.

## రేవంత్ వర్సెస్ రాజగోపాల్

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు మునుగోడు ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం లేపుతున్నాయి. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మంత్రి పదవి కోసం రెండేళ్లుగా సర్వ శక్తులు ఒడ్డుతున్న వార్తల్లోకెక్కడం కొత్తేమి కాదు. సమయం దొరికినప్పుడల్లా మంత్రి పదవి ఇవ్వాలంటూ సీఎం ను, అధిష్టానాన్ని టార్గెట్ చేసే ఆ ఎమ్మెల్యే ఇప్పుడు నేరుగా సీఎం కుర్చీ పై కన్నేశారు. ఓ మెట్టు పైకెక్కి ‘పులివెందులలో రాజశేఖర్ రెడ్డి ఎట్లనో మునుగోడులో రాజగోపాల్ రెడ్డి అట్లా...!! అంటూ తన నియోజకవర్గంలో స్పీచ్ లుమొదలు పెట్టారు. ఇది కేవలం ఉపమానం కాదు. మంత్రి పదవి ఇవ్వడం మాట ఇచ్చారు, మాట నిలబెట్టాలి, కపోతే నా టార్గెట్ మారదు. డైరెక్ట్ సీఎం చైర్ వైపే అంటూ అల్టిమేటం జారీ చేశారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ఎవరిని ఉద్దేశించి చేశారు!. నేరుగా సీఎం రేవంత్ రెడ్డి కుర్చీ కే ఎసరు పెట్టారా అన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో ఓపెన్గానే నడుస్తోంది. ఒకవైపు రేవంత్ రెడ్డి అధికార సమతుల్యతలు కేబినెట్ బ్యాలెన్స్, సామాజిక సమీకరణలు, మరోవైపు రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత బలం, నియోజకవర్గంపై సంపూర్ణ పట్టు ఇతర అంశాల సంకేతాలు రాజగోపాల్ రెడ్డి మాటల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొత్తానికి, మునుగోడు నుంచి వచ్చిన ఈ గర్జన కాంగ్రెస్లో నిశ్శబ్దాన్ని చెదరగొట్టింది. ఇది లేక రేవంత్ vs రాజగోపాల్ రెడ్డి పవర్ పాలిటిక్స్ తో కొత్త అధ్యాయం మొదలవుతుందా? రాబోయే రోజుల్లో ఈ ‘చేతి పట్టు’తుఫాన్ గా మారుతుందా?.. మంత్రి పదవి తో ఆగుతుందా వేచి చూడాలి.

**కీలక పదవులను భర్తీతో పాటు క్యాబినెట్ విస్తరణ చేయనున్నారా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఎన్నికలకు ముందు ఆ తర్వాత నేతలకు ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి పదవులతో పాటు కార్పొరేషన్ పదవులు కట్టబెట్టాలని భావిస్తున్నారట. అయితే కొందరు తమకు పదవులు ఇవ్వకపోతే ఊరుకునేది లేదని అల్టిమేటం జారీ చేస్తున్నారట.**

ఇంకొందరు అయితే తమకు పదవులు ఇవ్వకపోయినా సరే, కానీ వేరే పార్టీ నుంచి వచ్చిన వలస నేతలకు పోస్టులు ఇవ్వొద్దని అగ్రనేతలకు తేల్చి చెబుతున్నారట. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కాంగ్రెస్ పార్టీలో పదవుల జాతర స్టార్ట్ కానుందట. క్యాబినెట్‌లో మిగిలిన రెండు మంత్రి పదవులతో పాటు పలు కీలకమైన కార్పొరేషన్ పదవులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోందట. మరోవైపు కులసంఘాల కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీపై కూడా ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే మున్సిపల్ ఎన్నికల కోడ్ ఉన్నవారికి గతంలో హామీ ఇచ్చినవారికి అమాత్య పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు నేతలు. ఇక బీసీ వర్గం నుంచి కూడా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేరు ప్రధానంగా చర్చకు వస్తున్నా.. విప్ ఆది శ్రీనివాస్, మహిళా కమిషన్ ఛైర్మన్ కేవలం ఏడాదిన్నర మాత్రమే పదవిలో కొనసాగారు. కమిషన్ పదవీకాలం ఐదేళ్లు కాగా.. మూడున్నరేళ్లు ఈ పదవిలో ఉన్న సునితా లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో రాజీనామా



## క్యాబినెట్ విస్తరణ చేయనున్నారా?

రావడంతో పదవుల భర్తీకి బ్రేకులు పడ్డట్లు చెప్పుకుంటున్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులు భర్తీ చేస్తామని చెబుతున్నారట ప్రభుత్వ పెద్దలు. క్యాబినెట్ బెర్తుల కోసం హస్తం పార్టీలో హెవీ కాంపిటేషన్ ఉంది. సామాజిక వర్గాల వారీగా అమాత్య యోగం కోసం పోటీ పడుతున్నారు నేతలు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఇక రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి గట్టి పట్టుబడుతున్నారు. ఢిల్లీకి వెళ్లి పార్టీ అధిష్టానానికి విన్నవించుకున్నారు. ఇంతలో సీఎం రేవంత్ రెడ్డి పరిగి సభలో చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని మున్సిపల్ శాఖ మంత్రిని చేస్తానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్ ఫ్లోలో అలా మాట్లాడారా లేక రంజిత్‌రెడ్డిని మంత్రి చేయబోతున్నారా అనేది డిస్కషన్ పాయింట్‌గా మారింది. ఈ క్రమంలోనే వలస వచ్చిన నేతలకు కాకుండా.. పార్టీలో ముందు నుంచి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వంటి వారు పోటీ పడుతున్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే ప్రభుత్వం భర్తీ చేయాల్సిన కీలక పదవుల్లో మహిళా కమిషన్ ఒకటి. మహిళా కమిషన్ ఛైర్మన్‌తో పాటు సభ్యులుగా.. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కీలకంగా వ్యవహరించిన మహిళలకే అవకాశం ఇవ్వాలని హస్తం పార్టీ మహిళా నేతలు కోరుతున్నారు. అయితే ఈ పదవిని ప్రస్తుత జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఇవ్వబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది గ్రేటర్ మేయర్ విజయలక్ష్మీ పదవీకాలం ముగుస్తుంది. ఆ త్వరాత ఎన్నికల కోడ్ ముగియగానే విజయలక్ష్మికి మహిళా కమిషన్ ఛైర్మన్ పదవి కట్టబెట్టబోతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై మహిళా కాంగ్రెస్ నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతగానో కష్టపడిన తమను కాదని వేరే పార్టీలో పదవులు అనుభవించిన వారికి మహిళా కమిషన్ లాంటి కీలక పదవి ఇవ్వడం సరైన పద్ధతి కాదని పార్టీ పెద్దల దగ్గర గోడును వెళ్లబోసుకున్నారట. వాస్తవానికి ఇప్పటివరకు పనిచేసిన చేశారు. దీంతో మిగిలిన ఏడాదిన్నర కోసమే నేరెళ్ల శారదకు అవకాశం ఇచ్చారు. ఏడాదిన్నర కాలం కూడా సమర్థవంతంగా పనిచేశారన్న పేరు కూడా తెచ్చుకున్నారు. దీంతో ఆమెకు ఎక్స్‌టెన్షన్ ఖాయమనే అంతా భావించారు. అయితే కేకే కూతురు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మీ పదవీకాలం ఈ నెల ముగుస్తుండడంతో ఆమెకు మహిళా కమిషన్ ఛైర్మన్ పోస్టు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసమే ఇప్పటివరకు శారదకు ఎక్స్ టెన్షన్ ఇవ్వకుండా.. కొత్త వారితో భర్తీ చేయకుండా ఆపారన్న టాక్ నడుస్తోంది. దీనిపై ఒరిజినల్ కాంగ్రెస్ మహిళా నేతల్లో అసహనం వ్యక్తం అవుతోంది. డిమాండ్లు, అభ్యంతరాలు, ఆశావహులు ఈక్వేషన్స్ ఎలా ఉన్నా.. మార్చి ఫస్ట్ వీక్‌లో కాంగ్రెస్ పార్టీలో పదవుల పందేరం మాత్రం పక్కా అన్న టాక్ వినిపిస్తోంది. అయితే పదవుల పందేరంలో ఒరిజినల్ కాంగ్రెస్ వర్సెస్ కొత్త కాంగ్రెస్ నేతల్లో ఎవరి ఆశలు నెరవెరుతాయో చూడాలి మరి.